సమావేశము - VI
వాల్యూము - II
సెం. 2

వెల : రూ. 14-00
23 డిసెంబర్, 2016
గురువారం,
(శక సం. 1938,
మార్గశిరం - 10)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| I. | ప్రశ్నోత్తరాలు | ... | 1 |
| II. | సభా కార్యక్రమం : | ... | 13 |
| | 1. ప్రత్యేక ప్రస్తావనలు | | |
| | 2. వాయిదా తీర్మాన తిరస్కరణ | | |
| III. | లఘు చర్చ : | ... | 14 |
| | తెలంగాణకు హరిత హారం గురించి. | | |

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము – ఏడవ రోజు)

## శుక్రవారం, డిసెంబర్ 23, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. CHAIRMAN : I am to announce to the House that I have received the following Message from the Hon'ble Speaker, Telangana Legislative Assembly:

In accordance to Rule 123 of Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I transmit a copy in each of the following Bills passed by the Legislative Assembly on 21st December,2016.

1. The Telangana Payment of Salaries and Pension and Removal of disqualifications (Second Amendment) Bill, 2016 (L.A. Bill No.13 of 2016).

2. The Telangana Districts (Formation) (Amendment) Bill (L.A. Bill No.14 of 2016).

3. The Karimnagar (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.15 of 2016).

4. The Nizamabad (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.16 of 2016).

5. The Ramagundam (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.17 of 2016).

6. The Siddipet (Metropolitan Area) Police Bill, 2016 (L.A. Bill No.18 of 2016).

7. The Telangana Municipal Laws and Urban Development Authorities' Laws (Amendment) Bill, 2016 (L.A. Bill No.20 of 2016).

8. Sri Venkateswara Veterinary University (Amendment) Bill, 2016 (L.A. Bill No.21 of 2016).

### I. ప్రశ్నోత్తరాలు

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం. 1635 (61)ను సభ్యుడి కోరికమేరకు వాయిదా వేయడమైనది.

### తోపుడు బండ్ల వ్యాపార విధానం

ప్రశ్న నెం. 1682(62 )

సర్వశ్రీ కొంపల్లి యాదవరెడ్డి, సంకూరిరాజు, ఎం.ఎల్.సిలు:- గౌరవనీయులైన సమాచార సాంకేతిక విజ్ఞాన, మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో వీధి విక్రయదార్ల ప్రయోజనార్థం హాకర్స్ పాలసీని రూపొందించాలని ప్రతిపాదించడమయిందా?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

(ఇ) కొత్త పాలసీ క్రింద వీధి విక్రయదార్లకు గుర్తింపు కార్డులు, బీమా, రుణ సదుపాయాలను కల్పించడమవుతుందా?

(ఈ) అయితే, ఎప్పటిలోగా పాలసీని అమలుచేయడ మవుతుంది?

గౌ.న సమాచార సాంకేతిక విజ్ఞాన, మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె.తారక రామారావు):- (అ) అవునండీ.

(ఆ) కేంద్ర ప్రభుత్వం 2014 వీధి విక్రయదార్ల (జీవనోపాధి పరిరక్షణ మరియు వీధి అమ్మకాల క్రమబద్ధీకరణ) చట్టాన్ని రూపొందించింది. 38వ విభాగం ప్రకారం "2016, తెలంగాణ రాష్ట్ర వీధి అమ్మకాల పథకాన్ని" 05-01-2016 తేదీగల మునిసిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి (యుబిఎస్) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం. 11లో ప్రచురించడమయింది.

(ఇ) అవునండీ.

(ఈ) వీధి విక్రయదార్ల సర్వే కొనసాగుతున్నది. ఇప్పటివరకు:

1. 54,483 మంది వీధి విక్రయదార్లను సర్వే చేయడమయింది.

2. 11,012 మంది వీధి విక్రయదార్లకు గుర్తింపు కార్డులను జారీ చేయడమయింది.

3. 6,076 మంది వీధి విక్రయదార్లకు (ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన (పిఎంఎస్‌బివై)/ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై) క్రింద బీమా సదుపాయాన్ని కల్పించడమవుతున్నది.

4. వీధి విక్రయదార్లకు 8,875 పొదుపు బ్యాంకు ఖాతాలను తెరిచారు.

5. 545 సమిష్టి ప్రయోజన గ్రూపులను (సిఐజీలు) ఏర్పాటుచేసి, 163 సిఐజీలకు రూ. 208.00 లక్షల బ్యాంకు అనుసంధానాల సౌలభ్యం కల్పించడమయింది.

6. స్వయం ఉపాధి కార్యక్రమం (ఎస్ఇపి) క్రింద 255 మంది వీధి విక్రయదార్లకు రూ.188.90 లక్షల సౌలభ్యాన్ని కల్పించడమయింది.

7. 46 ఆర్థిక అవగాహన క్యాంపులను నిర్వహించడమయింది.

8. సామర్థ్య పెంపుదల క్రింద 1,480 మంది వీధి విక్రయదార్లకు శిక్షణలను ఇవ్వడమయింది.

9. పైలట్ కార్యక్రమంగా 42 మంది పానీ పూరీ అమ్మకందార్లకు జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) ద్వారా ఆహార భద్రత అవగాహన కల్పించడమయింది.

అయితే, సాధ్యమైనంత త్వరగా, మిగిలిన వీధి విక్రయదార్లు/హాకర్లను వర్తింపచేయడానికి చర్యలను తీసుకోవడమవుతున్నది.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి: (శాసన సభ నియోజకవర్గం) ధన్యవాదాలు మంత్రిగారూ సమాధానమిచ్చినందుకు. ఇది చాలా గొప్ప నిర్ణయం. మన ప్రభుత్వం ఇటువంటి లెజిస్లేషన్ ఒకటి పాస్‌చేసి వీధి విక్రయదార్లను ఆదుకోవడానికి చేసే ప్రయత్నంలో భాగంగా I am hopeful that a better Legislation will come into existence. కానీ కొన్ని విధాల్లో ఇంతకు ముందు మనం రైతుబజార్ల అనుభవం మనముందుంది. దాంట్లో ఒక చిన్న పొరపాటు అందామా లేక మంచి ఉద్దేశంతో చేసిందే కానీ దాంట్లో ఈ మహిళా సంఘాలకు ఇస్తామని తీసుకున్న నిర్ణయంలో వాటిల్లో మాఫియా ప్రవేశించింది. నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే ఇప్పుడు అక్కడ జరిగే ఏ శాఖ కూడా గ్రూపులో కెపాసిటీలో వచ్చేదేమీ లేదు. పేరు గ్రూపులో ఉన్నాకానీ మధ్య దళారీలు వచ్చేశారు. అదేరకంగా దీనిని చట్టం చేసేటప్పుడు ఈ మధ్య దళారులు రాకుండా ఏ రకంగా మనం అడ్డుకుంటామనేది ముఖ్యమైన గమనిక. ఈ జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరముంది.

రెండవది, నాకు తెలిసిన వరకూ దీనిపై చట్టమనేది ఇప్పటికే డ్రాఫ్టింగ్ స్టేజ్‌లో ఉండి ఉంటుంది. దాంట్లో ఇవ్వన్నింటికంటే మరొక ముఖ్యమైన అంశం బయోమెట్రిక్ విధానమేదైనా, లైసెన్స్ ఎవరికైతే ఇవ్వబడుతుందో వాళ్లకు ఏదో రకంగా ఎగ్జామ్ పెట్టే పద్ధతినేదైనా ప్రవేశపెడితే బాగుంటుందని నేను మంత్రిగారికి సూచన ఇస్తున్నాను.

శ్రీ ఎన్.రామచంద్రరావు: (పట్టభద్రుల నియోజకవర్గం-మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) అధ్యక్షా, ఈ హాకర్స్ విషయంలో గతంలో హైకోర్టులో మోతీలాల్‌నాయక్ జడ్జిమెంట్ ఒకటి ఉండేది. చాలామంది అన్‌లైసెన్స్‌డ్ హాకర్స్ కూడా ఉన్నారు. మళ్ళీ వాళ్ళను తీసేముందు వాళ్ళను రీహాబిలిటేట్ చేసి వాళ్ళను వెకేట్ చేయాలనే ఆర్డర్ కూడా ఉంది. గతంలో సుల్తాన్‌బజార్‌లో పాత పుస్తకాలు అమ్మేవారి కేసును హైకోర్టుముందు నేనే వాదించాను. ఆ అంశంలోకూడా ఆ విధంగానే రిహాబిలిటేట్ చేయడం జరిగింది. ఇప్పుడు చాలామంది అన్‌లైసెన్స్‌డ్ హాకర్స్ ఉన్నారు. They are being subjected to police harassment. వాళ్ళను రిహాబిలిటేట్ చేసేంతవరకూ పోలీసులు హెరాస్‌మెంట్ చేయకుండా, ఒకవేళ ట్రాఫిక్ ఇబ్బంది అయితే వాళ్ళకు అక్కడే ఏదైనా అడ్జస్ట్‌మెంట్ చేస్తే బాగుంటుందని భావిస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు యాదవరెడ్డిగారు, రామచంద్రరావుగార్లు చాలా ముఖ్యమైన విషయాలు లేవనెత్తారు. ఎందుకంటే లక్షలాదిమంది జీవనోపాధికి సంబంధించిన అంశం అది. కాబట్టి వీధి విక్రయదార్ల విషయంలో ప్రభుత్వం ప్రస్తుతం చాలా జాగ్రత్తగా సర్వే చేస్తోంది. ఇవాళ హైదరాబాద్‌లోనే కాదు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో కూడా మా ఆలోచనా విధానమేమంటే ప్రతి పట్టణంలో మూడు రకాల జోన్స్‌ను పెట్టాలని, ఒక రెడ్‌జోన్, ఒక యాంబర్ జోన్, ఒక గ్రీన్‌జోన్ పెట్టాలి. ఒకటేమో పూర్తిగా నో వెండింగ్ జోన్. ఒకటేమో సెమీ వెండింగ్ జోన్. ఒకటేమో పూర్తి వెండింగ్‌జోన్. పాదచారులకు హక్కులు ఉండాలని గతంలో కోర్టు తీర్పులు కూడా ఉన్నాయి. ఒకపక్కన ఫుట్‌పాత్ ఆక్రమణలు కూడా వాస్తవమే. కానీ ఆ ఫుట్‌పాత్‌ల మీద ఉన్నవారు చాలావరకూ పేదవారు. హాకర్సే ఎక్కువగా

ఉన్నారు. కాబట్టి చాలా జాగ్రత్తగా దీనిని బ్యాలెన్స్ చేసుకుంటూ చేయాల్సిన అంశం కాబట్టి ప్రభుత్వం చాలా ఆలోచనతోనే ముందుకు పోతోంది. ఉదాహరణకు వరంగల్ పట్టణంలో ఇప్పటికే కొన్ని హాకర్ జోన్స్ కూడా ఏర్పాటు చేసి ఉన్నాము. అదేరకంగా సుల్తాన్‌బజార్‌వంటి ప్రాంతాల్లో కూడా ఎల్ అండ్ టి, మెట్రో, హెచ్ఎంఆర్ వారితో కూడా మాట్లాడి అక్కడ హాకర్స్ జోన్ కూడా చాలా మంచి స్టాండర్డ్స్, స్పెసిఫికేషన్‌తో ఏర్పాటు చేయబోతున్నాము. హైదరాబాద్‌లోనే కాకుండా మిగతా అన్ని మున్సిపాలిటీలలో కూడా అదేస్థాయిలో మంచి పద్ధతుల్లో గ్రీన్‌జోన్స్‌లో మంచి వెండింగ్ జోన్స్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వముంది. దానితోపాటు ఈ హాకర్స్ కూడా నాణ్యతా ప్రమాణాలున్న డిజైన్స్ ఇవ్వాలి. వాళ్ళు తోపుడుబళ్ళు కానీ ఇతరత్రా ఏవైతే పెట్టుకుంటారో వాటికి కూడా నాణ్యతా ప్రమాణాలున్న డిజైన్ చేయించి నగరానికి కూడ ఒక మంచి లుక్ వచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. గౌరవ సభ్యులు యాదవరెడ్డిగారు లేవనెత్తిన ముఖ్యమైన ప్రశ్న ఇది. నేనుకూడా స్వయంగా ఉప్పల్‌లో ఒక రైతుబజార్ వెళ్ళినప్పుడు అక్కడున్న వ్యాపారస్థులు, మహిళలతో మాట్లాడినప్పుడు లైసెన్స్ ఒకరిపేరున, వ్యాపారం మరొకరు చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఏ జోన్‌లో అయితే మనం అవకాశం ఇచ్చామో, ఏ ప్రాంతంలో అయితే కూర్చోమన్నామో అక్కడ కూర్చోవడం లేదు. ఇంకా ఇతరత్రా కొన్ని సమస్యలున్నాయి. మధ్య దళారీలు, బినామీలు డబ్బులు వసూలు చేసేవాళ్ళు ఉన్నారు. అవన్నీ గమనంలో పెట్టుకునే ఈ చిన్నస్థాయిలో, కింది స్థాయిలో ఉన్న హాకర్స్‌కు ఇబ్బందిలేకుండాను, పాదచారుల హక్కులకు కూడా ఇబ్బందిలేకుండా ఒకమంచి పాలసీని తీసుకొస్తాము. ఈ శాసనసభ, శాసన పరిషత్తు సమావేశాల్లోనే బిల్లును కూడా తీసుకురావాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. ఇది తుది దశలో ఉంది. ఆ సందర్భంగా గౌరవ సభ్యులు ఇంకా నిర్దిష్టమైన సూచనలేమైనా ఇస్తే బిల్లులో అవసరమైతే ఆ సూచనలు కూడా తీసుకుని పొందుపరుస్తాము.

## గ్రామాలకు 14వ ఆర్థిక సంఘం నిధుల విడుదల

ప్రశ్న నెం. 1386(63)

శ్రీ వి.భూపాల్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గ్రామ పంచాయతీలకు జనాభా ప్రాతిపదికను 14వ ఆర్థిక సంఘం గ్రాంటులను నేరుగా విడుదల చేస్తారన్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, మండల ప్రజా పరిషత్తులు, జిల్లా ప్రజా పరిషత్తులు ఆర్థికంగా బలహీనపడి, తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు నీటి సెస్సు, విద్యుత్ ఛార్జీలు కూడా చెల్లించలేకపోతాయన్న విషయం వాస్తవమేనా?

(ఇ) ఈ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధాన వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):- (అ) అవునండీ.

(ఆ)లేదండీ.

(ఇ) గ్రామ పంచాయతీలలో జనాభా నిష్పత్తి ఆధారంగా సిపిడబ్ల్యుఎస్ పథకాల నిర్వహణ వ్యయాన్ని అంచనా వేసి, సదరు మొత్తాన్ని గ్రామ పంచాయతీల నుండి వసూలు చేసి, పిపిడబ్ల్యుఎస్ నిర్వహణ నిమిత్తం చెల్లించడమవుతున్నది.

శ్రీ వి. భూపాల్ రెడ్డి:(స్థానిక సంస్థలు-మెదక్) అధ్యక్షా, మన రాష్ట్రంలో చాలా తక్కువ జనాభా ఉన్న గ్రామపంచాయతీలు ఎక్కువగా ఉన్నాయి. మోరోవర్ తండాలను కూడా గ్రామపంచాయతీలుగా కొన్ని ప్రకటించినాము. కాబట్టి అటువంటి సందర్భంలో వారి జనాభా ప్రాతిపదికమీద, వారికి నిధులు మంజూరు చేసినట్లయితే ఆ గ్రామంలో చేపట్టాల్సినవి సుమారు 20 అంశాలున్నాయి. కాబట్టి ఆ నిధులు సరిపోవడంలేదు. గతంలో మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు నిధులు రావడంవల్ల వారు ఆదుకునే అవకాశం ఉండేది. ప్రస్తుతం మాత్రం మండల, జిల్లా పరిషత్తులలో ఒక్క పైసాలేదు. కాబట్టి అటువంటి గ్రామ పంచాయతీలను 14వ ఆర్థిక సంఘం ద్వారా రాకపోయినా మన రాష్ట్రప్రభుత్వమేమైనా ఆదుకునే అవకాశం ఉన్నదా? వాటికి నిధులేమైనా విడుదలచేసే అవకాశం ఏదైనా ఉన్నదా అని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రామచంద్రరావు: అధ్యక్షా, ఈ ప్రశ్న వచ్చింది కాబట్టి మంత్రిగారిని అడుగుతున్నాను. పంచాయతీ సర్పంచ్‌లకు నేరుగా వచ్చే అమౌంట్‌లు ఏవైతే ఉన్నాయో అవి డైవర్ట్ అయ్యి కరెంటు బిల్లులకు అంటే 73, 74 ఆర్టికల్ అమెండ్‌మెంట్ ఫండింగ్ స్పిరిట్‌తో దానిని ఉల్లంఘించి 14వ ఆర్థిక సంఘం నుంచి నేరుగా గ్రామపంచాయతీలకు వచ్చే ఫండ్స్‌ను గ్రామ పంచాయతీ సర్పంచ్ తియ్యకుండా దానిని వేరేవిధంగా వాడుతున్నారని గ్రామ సర్పంచ్‌ల నుండి అనేకరకాలైన ఫిర్యాదులు ఉన్నాయి. దానిపైకూడా మంత్రిగారు స్పందించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:(శాసన సభ నియోజకవర్గం) గతంలో ఇలాంటి ప్రశ్నలకు ఇప్పుడున్న మున్సిపల్ మినిస్టర్, అప్పటి పంచాయతీరాజ్ మినిస్టర్‌గారు సమాధానమివ్వడం జరిగింది. గతంలోకూడా అడిగినాము. గతంలో 13వ ఆర్థిక సంఘం నుండి వచ్చిన డబ్బును 73, 74 ఆర్టికల్ ప్రకారంగా ఏ అంశానికి సంబంధించిందీ అక్కడే ఖర్చుపెట్టుకుని, అక్కడ అవసరాలు ఉన్నవాళ్ళు గ్రామసభలు నిర్వహించుకుని డిసైడ్ చేసి ఉంటారు కానీ కరెంటు బిల్లులకు ఆ డబ్బులు ఖర్చు పెట్టడం లేదు. రెండోది, చీఫ్ విప్ సుధాకరన్నగారు చాలా మంచి ప్రశ్న వేశారు. ఇప్పుడు గ్రామ పంచాయతీలకు ఫండ్స్ రావడం లేదు. జిల్లా పరిషత్తులో లేదు. మండల్‌లో ఉంది. గతంలో ఉన్న డబ్బుల విషయంలో ఎం.ఎల్.ఏలు తమ ఇష్టం వచ్చిన విధంగా ఖర్చు పెడుతున్నారని, పంచాయతీరాజ్ మినిస్టర్‌గారి దృష్టికి కూడా వచ్చింది. ఉదాహరణకు నిజామాబాద్ జిల్లా పరిషత్తులో ఉన్న డబ్బులు ఆ మండల ఎం.పి.పికి ఇవ్వకుండా ఎం.ఎల్.ఏలే తీసుకుంటున్నారు. అంటే ఎం.ఎల్.ఏలకు ఇప్పుడు ముఖ్యమంత్రిగారు మూడుకోట్ల రూపాయలు ఇచ్చారు కాబట్టి ఐదు, పది లక్షలు వచ్చే జడ్.పి.టి.సిలో ఉన్న తక్కువ మొత్తాలను కూడా అక్కడున్న ఎం.ఎల్.ఏ.లే తీసుకుంటున్నారు. వాళ్ళు ఇచ్చిన ప్రతిపాదనలకే జిల్లా కలెక్టర్‌గారు అక్కడ మంజూరు చేస్తున్నారు. ఈ విషయంపై ఆదిలాబాద్, నిజామాబాద్‌లలో ధర్నా అయ్యింది. ఒక పార్టీ అని కాకుండా అన్ని పార్టీల జడ్.పి.టి.సిలు ధర్నా చేసినారు. తమ ఫండ్స్‌లో నుండి ప్రభుత్వం ఎందుకు తీసుకుంటుంది. ఆర్టికల్ 73, 74 ప్రకారంగా మాకు హక్కుంది. దయచేసి మంత్రిగారు స్పెసిఫిక్‌గా హౌస్‌కు తెలియజేయండి. ఈ 14వ ఆర్థిక సంఘం నుండి వచ్చిన డబ్బులు ఆ పంచాయతీ సర్పంచ్‌ నుంచి జిల్లా పరిషత్తు ఛైర్మన్ వరకు వాళ్ళే వాళ్ళ గ్రామ సభలు పెట్టి, లేకుంటే నార్మ్స్ ప్రకారంగా వేటికి ఖర్చుపెట్టాలో వాటికే ఖర్చుపెట్టండని, ఇతర అవసరాలైన కరెంటు బిల్లులకు కానీ, శాసన సభ్యులు, మంత్రులను ఆ డబ్బులు వాడకుండా స్థానికసంస్థలకు అధికారం ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, ఈ అంశానికి సంబంధించి ఒకసారి మొత్తం పరిశీలన చేస్తే 2004-05 నుంచి 2013-14 వరకు అంటే గడచిన పది సంవత్సరాలలో జిల్లా పరిషత్తులకు వస్తున్నటువంటి నిధులు అది పర్ కాపిటా ఇన్‌కం కావచ్చు, సినరేజ్ కావచ్చు ఈ పది సంవత్సరాలకు కలిపి రూ.122.66కోట్లు జిల్లా పరిషత్తుకు రావడం జరిగింది. అదే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014-15, 2015-16 రెండు సంవత్సరాల్లో రూ.25.53కోట్లు రావడం జరిగింది. అలాగే గతంలో 12వ ఆర్థిక సంఘంలో రూ.264.90కోట్లు 2005-06 నుండి 2009-10 వరకు, 13వ ఆర్థిక సంఘం ద్వారా 2010-11 నుంచి 2014-15 వరకు రూ.408కోట్లు జిల్లా పరిషత్తులకు రావడం జరిగింది. అలాగే మండల ప్రజా పరిషత్తులకు సంబంధించినప్పుడు 2004-05 నుంచి 2013-14 వరకు అంటే పది సంవత్సరాల్లో రూ.247.69కోట్లు మండలాలకు నిధులు రావడం జరిగింది. గడచిన రెండు సంవత్సరాల్లో రూ.99.77కోట్లు నిధులు రావడం జరిగింది. గ్రామ పంచాయతీలలో చూసినప్పుడు 2005-06 నుంచి ఈరోజు వరకు చూసినప్పుడు 2011-12లో రూ.212కోట్లు 2012-13లో రూ.55కోట్లు 2013-14లో రూ.351కోట్లు, 2014-15లో రూ.736కోట్లు 2015-16లో రూ.744కోట్లు 2016-17లో రూ.428కోట్లు గ్రామ పంచాయతీలకు ఇప్పటికే నిధులు ఇవ్వడం జరిగింది. అంటే వ్యత్యాసమనేది గతంతో పోల్చినప్పుడు ఎక్కడా కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడుకోలేదు. ఏదైతే సభ్యులు మాట్లాడడం జరిగిందో 14వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చినటువంటి నిధులు మొత్తంకూడా గ్రామ పంచాయతీలకే జమ చేయడం జరిగింది.

అధ్యక్షా, ప్రధానంగా జిల్లా పరిషత్తులైనా, మండల పరిషత్తులైనా, గ్రామ పంచాయతీలు అయినా వచ్చినటువంటి నిధులు ఏ రూపకంగా వచ్చినా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మొత్తంగా 14వ ఆర్థిక సంఘం నిధులు మరియు రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన సీనరేజ్, పర్ కాపిటాకు సంబంధించిన మొత్తం నిధులను కలిపి గ్రామ పంచాయతీలకు ఇవ్వడం జరిగింది. అయితే ఇక్కడ మనం గమనించాల్సింది గ్రామ పంచాయతీకి నిధులు వచ్చినా, జిల్లా పరిషత్తుకు నిధులు వచ్చినా, మండలానికి నిధులు వచ్చినా వీళ్ళు ఖర్చుపెట్టేది ప్రధానంగా త్రాగునీటి సమస్య పరిష్కారం కొరకు. ఏ గ్రామ పంచాయతీ అకౌంట్ చూసినా ఆల్‌మోస్ట్ 30 నుండి 40 శాతం వరకూ ఈ త్రాగునీటి పైనే. అంటే మోటార్లకు, రిపేర్లకు ఇతరత్రా ఖర్చుపెట్టడం జరిగింది. అలాగే కొంత శానిటైజేషన్‌కు, పవర్ బిల్లుకు సంబంధించి ఖర్చుపెట్టడం జరిగింది. అధ్యక్షా, శాసనసభలో కూడా దీనిపై చర్చ జరిగింది. గ్రామ పంచాయతీలకు వచ్చినటువంటి 14వ ఆర్థిక సంఘం నిధులు ఇవ్వలేదని, అలాగే కరెంటు ఛార్జెస్‌ను గ్రామ పంచాయతీలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలోనే కరెంటు ఛార్జీలను కట్ చేసుకుని మిగతా నిధులను మాత్రమే ఇవ్వడం జరిగిందనే పద్ధతితో మాట్లాడడం జరిగింది. అది వాస్తవం కాదు.

అది చూస్తే గతంలో గడచిన పది సంవత్సరాల్లో ఆ పద్ధతిని కొనసాగించారు. అంటే, 2000వ సంవత్సరం నుండి 2013వ సంవత్సరం వరకు చూస్తే, 14వ ఫైనాన్స్ కమీషన్ ద్వారా వచ్చిన నిధులు

అట్లాగే ప్రొఫెషనల్ ట్యాక్స్ కావచ్చు, అంటే అన్ని రకాల హెడ్స్ ద్వారా వచ్చిన నిధులను at source cut చేసి గతంలో గ్రామ పంచాయితీలకు ఇచ్చాయి. ఈరోజు 14వ ఫైనాన్స్ కమీషన్ ద్వారా వచ్చిన నిధులని ఎక్కడా కూడా కట్ చేయలేదు. నేరుగా గ్రామ పంచాయితీలకు ఇవ్వడం జరిగింది.

10.20 ఉ. అధ్యక్షా, గతంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని, కేంద్రప్రభుత్వం ద్వారా గాని వచ్చిన నిధులను వాటర్ సప్లై మరియు రోడ్లను బాగు పరచడం కొరకు జిల్లా, మండల పరిషత్తులు ఖర్చుపెట్టడం జరిగేది. ఈరోజు 2004-05 సంవత్సరం నుండి 2013-14 సంవత్సరం వరకు లెక్కలు చూసినట్లయితే, రాష్ట్ర ప్రభుత్వం ఇన్వాల్వ్ కాకుండా గ్రామ పంచాయతీ, జిల్లా, మండల పరిషత్తుల ద్వారా అక్కడి రోడ్ల మెయిన్‌టెనెన్స్‌కు రూ.259.68 కోట్ల నిధులను ఖర్చు పెట్టడం జరిగింది. కానీ గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి నాయకత్వాన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకు దాదాపు రూ.1,343.07 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అంటే ప్రభుత్వమే నేరుగా ఈ రోడ్ల మెయిన్‌టెనెన్స్‌కోసం గ్రామ పంచాయతీల నిధుల జోలికి పోకుండా అదనంగా ఖర్చు పెట్టడం జరిగింది.

అలాగే, మంచినీటికి సంబంధించి 2012-13 సంవత్సరంలో కేవలం రూ.33.51 కోట్లు, 2013-14 సంవత్సరంలో రూ.20.11 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 సంవత్సరం నుండి 2016 సంవత్సరం వరకు ఒక్కొక్క జిల్లాకు రూ.30.00 కోట్ల నుండి రూ.40.00 కోట్లు, మహబూబ్‌నగర్ జిల్లాకు సిఆర్‌ఎఫ్, నాన్ సిఆర్‌ఎఫ్ కలిపి రూ.60.00 కోట్ల వరకు ఖర్చు పెట్టడం జరిగింది. అంటే... గ్రామ పంచాయతీ, జిల్లా, మండల పరిషత్తుల బాధ్యతను తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా నిధులను ఖర్చు పెట్టడం జరిగింది.

అదేవిధంగా కరెంటు బిల్లులకు సంబంధించి సిపిడబ్ల్యుఎస్ ద్వారా వాటర్ సప్లై పథకం క్రింద ఇప్పటికే రూ.50.00 కోట్ల నిధులను ఖర్చు పెట్టే విధంగా ఆదేశాలివ్వడం జరిగింది. గతంలో కేంద్ర ప్రభుత్వం నుండి బిఆర్‌జిఎఫ్ నిధులు వచ్చేవి. ఇవ్వాళ ఆ బిఆర్‌జిఎఫ్ క్రింద నిధులను ఇవ్వడం లేదు. అయినా కూడా రోడ్ల మెయిన్‌టెనెన్స్, మంచినీరు, కరెంట్ బిల్లులకు సంబంధించి అదనంగా ప్రభుత్వమే భరిస్తోంది. ఈ మధ్యకాలంలో జరిగినటువంటి రెవ్యూ సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి గారు కమ్యూనిటీ వాటర్ స్కీమ్ మెయిన్‌టెనెన్స్‌కు సంబంధించి విద్యుత్ ఛార్జీలు రద్దు చేసే విధంగా విద్యుత్ శాఖకు ఒక లేఖను రాయడం జరిగింది. అది ప్రాసెస్‌లో ఉన్నది.

ఆనాడు మహాత్మాగాంధీ గారు గ్రామ స్వరాజ్యం రావాలి, గ్రామాలు స్వచ్ఛందంగా ఉండాలనే ఆలోచనతో అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఈరోజు పంచాయతీరాజ్‌శాఖ ద్వారా దాదాపు రూ.400 కోట్లతో గ్రామాల్లో సి.సి రోడ్లు వేయడానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. గౌరవ ఎల్‌ఓపి గారు మాట్లాడుతూ, జిల్లా పరిషత్తు జడ్‌పిటిసి లకి సంబంధించిన నిధులను ఎంఎల్‌ఏలు వాడుకుంటున్నారని ప్రస్తావించారు. మండల పరిషత్తు నిధులైనా, జిల్లా పరిషత్తు నిధులైనా ఆయా మండల, జిల్లాల పరిధిలో తీర్మానం చేసిన తరువాత నిధులను ఖర్చు పెట్టడం జరుగుతుంది. అందులో రాష్ట్ర ప్రభుత్వం గాని, ఇతరులు గాని జోక్యం చేసుకోవడానికి చట్ట పరంగా ఎటువంటి రూల్స్ లేవు.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఈ రెండు సంవత్సరాలలోనే గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నారు. వాటర్ గ్రిడ్ ద్వారా గ్రామ పంచాయతీలు, జిల్లా, మండల పరిషత్తులకు వచ్చే సంవత్సరం నుండి రూ.40,000 కోట్లు ఖర్చు పెట్టి మిషన్ భగీరథ ద్వారా నీరు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

అలాగే గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని హరిత హారం, పరిశుభ్రంగా ఉండాలని ఓడిఎఫ్, అలాగే మ్యాజిక్ కిట్స్ ద్వారా రోడ్లు శుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేయడం జరుగుతున్నది. గడిచిన 14 సంవత్సరాల కంటే ఈ రెండు సంవత్సరాలలో ఖర్చు పెట్టిన నిధులు ఏ రకంగా చూసినా అదనంగా ఉన్నాయి తప్ప, తక్కువగా ఖర్చు పెట్టలేదు. వచ్చే రెండు సంవత్సరాలలో గ్రామాలలో సుపరిపాలన రావడం కొరకు భారతదేశానికే ఒక ఆదర్శంగా ఉండేటట్లు మన ప్రభుత్వం ముందుకెళుతోంది.

మిస్టర్ ఛైర్మన్ః ప్రశ్న నెం.1621, 1449 సభ్యుల కోరికమేరకు వాయిదా వేయడమైనది.

## ప్రభుత్వంచే విద్యుత్తు కొనుగోలు

ప్రశ్న నెం.1412 (66)

సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, ఎం. రంగారెడ్డి, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రభుత్వం వివిధ వనరుల నుండి విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, 2014, జూన్ 2వ తేదీ నుండి ప్రభుత్వం వివిధ కంపెనీలతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాల వివరాలు ఏమిటి?

(ఇ) 2014, జూన్ 2వ తేదీ నుండి రాష్ట్రంలో ఉత్పత్తి చేసిన విద్యుత్ పరిమాణం ఎంత, ఇతర రాష్ట్రాలు, కంపెనీల నుండి కొనుగోలు చేసిన విద్యుత్ ఎంత?

గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్ రెడ్డి ):- (అ) అవునండీ.

(ఆ) 2014, జూన్ 2వ తేదీ తర్వాత టిఎస్ డిస్కంలు కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(i) దీర్ఘకాలిక సాంప్రదాయక:

| వరుస సంఖ్య | పేరు | పిపిఏ కుదుర్చుకున్న తేదీ | సామర్థ్యం ఎండబ్ల్యులో |
|---|---|---|---|
| 1. | మెస్సర్స్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ | 18-01-2016 | 2X600 |
| 2. | కెటిపిపి II వ దశకోసం టిఎస్ జెన్కో | 27-01-2016 | 600 |
| 3. | సిఎస్‌పిడిసిఎల్ తో (చత్తీస్‌ఘడ్ డిస్కాం) | 22-09-2015 | 1000 |
| 4. | మెస్సర్స్ ఎన్‌టిపిసి Iవ దశ | 18-01-2016 | 2X800 |
| 5. | మెస్సర్స్ టిపిసిఐఎల్ (థర్మల్ పవర్ టెక్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) | 18-02-2016 | 570 |

(ii) దీర్ఘకాలికంగా పునరుద్ధరించదగినవి (అనుబంధం-I లో వివరాలు)

| సంవత్సరం | సౌర | | పవన & ఇతర ఎన్సిఇలు | |
|---|---|---|---|---|
| | సంఖ్య | ఎండబ్ల్యు | సంఖ్య | ఎండబ్ల్యు |
| 2014-15 | 78 | 622 | 1 | 100 |
| 2015-16 | 66 | 1988 | -- | -- |
| 2016-17 | -- | -- | 1 | 7.5 |

(iii) స్వల్పకాలిక (అనుబంధం-II లో వివరాలు)

| సంవత్సరం | సంఖ్య | ఎండబ్ల్యు |
|---|---|---|
| 2015-16 | 55 | 3815 |
| 2016-17 | 30 | 2044 |

(ఇ) 2014, జూన్ 2వ తేదీ నుండి రాష్ట్రంలో ఉత్పత్తి చేసిన విద్యుత్ మరియు ఇతర రాష్ట్రాలు, కంపెనీల నుండి కొనుగోలు చేసిన విద్యుత్ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | ఆర్థిక సంవత్సరం | తెలంగాణ ప్లాంట్ల నుండి మొత్తం ఉత్పత్తి (100 శాతం) టిఎస్‌జెన్కో (థర్మల్) ఎంయు | టిఎస్‌జెన్కో (హైడల్) ఎంయు | ఇతర రాష్ట్రాలు, కంపెనీల నుండి కొనుగోలు చేసిన విద్యుత్ (ఎంయు) |
|---|---|---|---|---|
| 1. | 2014-15 | 12192 | 3001 | 27096 |
| 2. | 2015-16 | 13730 | 263 | 39574 |
| 3. | 2016-17 (2016, సెప్టెంబర్ వరకు) | 7481 | 571 | 17916 |

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : (శాసన సభ నియోజకవర్గం)అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చాలా డిటేయిల్డ్‌గా అడిగినటువంటి అంశాల మీద స్టేట్‌మెంట్ ఇచ్చారు. దేశవ్యాప్తంగా మిగులు విద్యుత్ ఉన్నది. థర్మల్ విద్యుత్ ప్లాంట్ల విషయంలో వేలాది కోట్ల రూపాయలతో నిర్మాణం చేయబోతున్నారని కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రిగారు ఇటీవల చెప్పారు. కానీ, ఈరోజు పెద్ద ఎత్తున విద్యుత్‌కు సంబంధించి ఒక యూనిట్‌కు రెండు రూపాయల ఇరవై పైసలకు దేశవ్యాప్తంగా సప్లై చేయడం జరుగుతోంది. దేశంలో ఎలాంటి పరిస్థితి ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఇంకా మిగులు విద్యుత్ ఉంటుందని గౌరవ పీయూష్‌గోయల్ గారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది.

ఇప్పుడున్నటువంటి ఆర్థిక పరిస్థితుల్లో విద్యుత్ చాలా అవసరం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో వరుస కరువులు వస్తే విద్యుత్‌ను యూనిట్‌కు పది, పన్నెండు రూపాయలకు కొన్న రోజులు కూడా ఉన్నాయి. ఇవ్వాళ జెన్కో ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గారు పిఎల్ఎఫ్ (పవర్ లోడ్ ఫ్యాక్టర్) గత మూడు సంవత్సరాలలో గణనీయంగా తగ్గిపోవడం జరిగినందున జెన్కో కు కనీసం రూ.5,000 కోట్లైనా ఇవ్వకపోతే ఇబ్బందులు ఏర్పడుతాయని ప్రభుత్వానికి ఒక లేఖ రాయడం జరిగింది.

నాకు పవర్ విషయంలో టెక్నికల్ నాలెడ్జ్ లేకపోయినా, ఒక ప్రజా ప్రతినిధిగా నేను చెప్పేదేమంటే, మన రాష్ట్రానికి ఇన్ని అప్పులు ఉన్నప్పుడు జెన్కో మరియు విద్యుత్ శాఖలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన స్కీమ్‌లో చేరి, పవర్ పర్చేజ్ అగ్రిమెంటు ద్వారా విద్యుత్‌ను యూనిట్‌కు ఆరు, ఏడు రూపాయలకు కొనడం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున ప్రైవేటు ప్లేయర్స్ నుండి విద్యుత్‌ను కొనాల్సిన అవసరమేమి వచ్చింది?

ఆ అగ్రిమెంట్ క్లాజ్‌లో ఈరోజు పవర్ అవసరం లేకపోతే విత్‌డ్రా చేసుకొనే క్లాజ్ కూడా ఉంది. నాకు తెలిసినంత వరకు కొంతమంది అధికారులు ఒక్కసారి విత్‌డ్రా చేసుకుంటే రాబోయే రోజుల్లో పవర్ అవసరమనుకుంటే ఇబ్బంది ఉంటుందనే ఉద్దేశ్యంతో కొనసాగిస్తున్నారు. దానివల్ల మన రాష్ట్రానికి విపరీతమైనటువంటి భారం పడుతుంది. జెన్‌కో, డిస్కంలకు అన్నింటికి ప్రభుత్వశాఖల నుండి దాదాపు రూ.2,000 కోట్ల వరకు రావాలి. ఈ విధంగా చూసినట్లయితే పవర్ జనరేషన్‌లో గాని, పవర్ పర్చేజ్ ఇష్యూలో గాని ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో ఏ రకంగా ఆరోగ్యకరం? కేంద్ర ప్రభుత్వం ఒకవైపు ఎక్సెస్ పవర్ ఉంది కాబట్టి రెండు రూపాయల ఇరవై పైసలకే సప్లై చేస్తామంటుంది. కానీ ప్రభుత్వం జనరేట్ చేసే పవర్ దాదాపు ఐదు రూపాయల ఇరవై పైసల వరకు భారం పడుతోంది.

ఒక వైపు విద్యుత్ చార్జీలు పెంచారు, ఇంకోవైపు డిస్కంలు అప్పుల పాలైయాయని అన్నారు, అలాగే మన రాష్ట్రానికి రూ.5,000 కోట్లు కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారు. ఈ నేపథ్యంలో మన ప్లాంట్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి కాబట్టి పవర్ పర్చేజ్ ఇష్యూ గురించి మానిటరింగ్ మెకానిజంతో ఎప్పుడైనా ప్రైవేటు ప్లేయర్స్‌ని విత్‌డ్రా చేసుకునే అవకాశముంటే, ఇంత బర్డెన్ చేసి కొనాల్సిన అవసరం లేదు. ఇవ్వాళ మన రాష్ట్రం అప్పుల బాధలో ఉన్నందున అల్టిమేట్‌గా కన్జ్యూమర్స్‌కు ఎఫెక్ట్ అవుతుంది కాబట్టి ఈ పవర్ పర్చేజ్ అగ్రిమెంటుని ఒకసారి రెవ్యూ చేసి ఏది అవసరమో, ఏది కాదో, ఎక్కడెక్కడ విత్‌డ్రా చేసుకోవాలో అక్కడ యాక్టు ప్రకారం చూసి, అంచనా వేసి బడ్జెట్ తగ్గించుకుంటే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఈ ప్రభుత్వం 2014 సంవత్సరంలో 27,096 మిలియన్ యూనిట్ల పవర్‌ను పర్చేజ్ చేసిందని స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఇప్పుడున్నటువంటి జనరేషన్‌కి పవర్ పర్చేజ్ 15,193 మిలియన్ యూనిట్లు ఉండాలి, కానీ 27,000 మిలియన్ యూనిట్లుగా ఉన్నది. అలాగే 2015-16 సంవత్సరంలో చూసినట్లయితే, 13,000 మిలియన్ యూనిట్లు జనరేట్ చేస్తే, ఇతర రాష్ట్రాల నుండి 39,000 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను కొనుగోలు చేయడం జరిగింది. ఇంత పెద్దమొత్తంలో విద్యుత్‌ను కొన్నారు. అంటే బైఫర్‌కేషన్ జరిగినప్పుడు విద్యుత్ కోత ఉందని కొన్నారు. కానీ, కొనేటప్పుడు short term లో మన రాష్ట్రానికి డిస్కంల మీద ఎంత భారం పడింది? ఎందుకంటే మనకు నార్త్, సెంట్రల్ డిస్కంలు మాత్రమే ఉన్నాయి. ఈ అప్పులన్నీ ఎలా తీరుస్తారు? కన్జ్యూమర్స్ మీద ఇప్పటికే చార్జీలు పెంచారు. మళ్లీ తెలంగాణ ERC దగ్గర ధరలు పెంచమని కంపెనీలు దరఖాస్తులు పెట్టుకున్నాయి. ఈ అప్పులన్నీ రాష్ట్ర ప్రభుత్వం భరించి కంపెనీలకు రిలీఫ్ ఇస్తుందా, లేకపోతే పవర్ పర్చేజ్ చేసిన దానికి ఆ కంపెనీల మీద పడ్డ భారాన్ని కన్జ్యూమర్స్ మీద తీసుకుంటుందా? 2015-16 సంవత్సరం నుండి 2016-17 సంవత్సరం వరకు పర్చేజ్ చేసిన దాంట్లో ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారో, దయచేసి చెప్పవలసిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. జగదీష్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు ధరల గురించి మాట్లాడారు. విద్యుత్ విషయంలో రూపాయి, రెండు రూపాయలకు దొరికినట్లు ఎక్కడా కూడా సమాచారం లేదు. మనం ఓపెన్ కాంపిటీషన్‌లో బిడ్డింగ్ ద్వారా ఇ-టెండర్ విధానం వలన ఏదైతే అతి తక్కువ ధరకు వస్తుందో దానినే కొనడం జరుగుతుంది. అవకాశముంటే వారు కూడా పాల్గొనవచ్చు. లేదా వారికి తెలిసిన కంపెనీలు ఉంటే ఇందులో పాల్గొని అర్ధరూపాయికో, రూపాయికో ఇస్తే తీసుకోవడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు.

గత ప్రభుత్వంలో విద్యుత్‌ను యూనిట్‌కు పది, పన్నెండు రూపాయలకు కొన్న రోజులు కూడా ఉన్నాయని అన్నారు. దానికి సంబంధించి మా దగ్గర లెక్కలున్నాయి. అందులో ఏ మాత్రం అనుమానం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి వారు తక్కువలో తక్కువ ఆరు రూపాయలకు ఇటు అటుగా పే చేస్తున్నారు. మన ప్రభుత్వం ఇ-టెండర్ విధానం ద్వారా ఓపెన్‌గా, పారదర్శకంగా పిలిచిన తరువాత ఇప్పటి వరకు నాలుగు రూపాయల పన్నెండు పైసలకు వరకు తీసుకోవడం జరిగింది. ఆ విద్యుత్‌ను వివిధ సందర్భాలలో ఎక్సెస్‌గా తీసుకున్నప్పుడు ఆరోజులో ఒకోసారి తక్కువకు కూడా దొరుకుతుంటుంది. మనకు ఎప్పుడైనా అందుబాటులో ఉండి, అవసరమైన మేరకు టెండర్లు పిలిచినప్పుడు అతి తక్కువ ధరకు ఏ రాష్ట్రంలోనైనా, ఏ సంస్థలోనైనా సరఫరా చేసే విధంగానే మనం కూడా చేస్తాం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఇంకా మిగులు విద్యుత్ ఉంటుందని గౌరవ పీయూష్ గోయల్ గారు స్టేట్‌మెంట్ ఇచ్చారని గౌరవ సభ్యులు అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఎన్‌టిపిసి అనే సంస్థ ఇవ్వాళ దేశంలో ప్రధానంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అత్యంత ఎక్కువగా ఆరు రూపాయల ఇరవై పైసలకు ఎన్‌టిపిసి సంస్థకు పే చేయడం జరిగింది. అది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించింది కాబట్టి అక్కడ మనమేమి

చర్చించడానికి అవకాశముండదు. దీర్ఘకాలిక అగ్రిమెంట్లకు సంబంధించి అన్నింటినీ కూడా ERC వారు ధరను నిర్ణయిస్తారు. వారు నిర్ణయించిన తరువాతనే మనం తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలుసు.

ఇంకొక విషయం ఏమిటంటే, పోయిన సంవత్సరం ఎండాకాలంలో మన రాష్ట్రంలో తీవ్రమైన కరెంట్‌కోత ఉన్నప్పుడు ఎక్కడ అందుబాటులో ఉందో అని చూస్తే, ఎన్‌టిపిసి వారి దగ్గర ఒక వంద మెగావాట్లకు వరకు ఉందని తెలుసుకొని వారిని సంప్రదిస్తే యూనిట్‌కు పది రూపాయలకు అది కూడా 3 నెలల అడ్వాన్స్ ఇస్తేనే ఇస్తామని అన్నారు. భారతదేశ చరిత్రలో విద్యుత్ కొనుగోలు విషయంలో ఎవ్వరూ అడ్వాన్స్ అడిగిన వారు లేరు. యూనిట్‌కు పది రూపాయలకు ఇస్తున్నాం కాబట్టి మీరు ఇస్తారో, ఇవ్వరో అని 3 నెలలు అడ్వాన్స్ అడుగుతున్నామని అన్నారు. అందుకు మన ప్రభుత్వం తీసుకోలేదు. తరువాత అదృష్టవశాత్తు పదిహేను రోజుల తరువాత బయట తక్కువ ధరకు తీసుకోవడం జరిగింది.

ఈ విధంగా ఎంత వీలైతే అంత మనకు అందుబాటులో ఉన్న లైన్ల ద్వారా తీసుకొని, ప్రజల మీద భారం పడకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుంటోంది. అన్ని కూడా ఓపెన్‌గానే వస్తాయి. వారు కూడా ఆన్‌లైన్‌లో చూస్తున్నారని మాకు తెలుసు. అందుకే విద్యుత్ ధరను తగ్గించే ప్రయత్నం చేశాం కాబట్టే వారు ఆరు రూపాయల నుంచి పది రూపాయిల వరకు చెల్లించిన దానిని ఇవ్వాళ నాలుగు రూపాయల పన్నెండు పైసలకు తేగలిగామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే గౌరవ పెద్దలు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం ఉత్పత్తి చేసిన విద్యుత్ కంటే కొన్నదే ఎక్కువగా ఉందని అన్నారు. వాస్తవమే అధ్యక్షా. గతంలో విద్యుత్ ఇచ్చినా, ఇవ్వకపోయినా నడిచేది. వారి హయాంలో అప్పుడు అలా నడిచింది.

**10.40 ఉ.** అధ్యక్షా, ఒక సంవత్సర కాలం సమయమివ్వండి. అనుకున్న రీతిలో తప్పకుండా విద్యుత్ రంగంలో మార్పులు తీసుకొస్తాము. గృహ వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు గతంలో చాల ఇబ్బందులు పడ్డారు. గతంలో దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామికవేత్తలలో తెలంగాణ పట్ల ఒక చెడ్డ పేరు తీసుకువచ్చారు. దానిని తొలగించి, వారికి తెలంగాణ పట్ల విశ్వాసం కల్పించాలి. గతంలో ఒక రోజు పవర్ హాలిడేగా ఉండేది, దానిని తీసివేసి ఒక్క నిమిషం కూడా కరెంట్ పోకుండా చూడవలసిన అవసరం ఏర్పడింది.

వ్యవసాయ రంగంలోని రైతులకు రోజుల తరబడి, వారాల తరబడి కరెంటు లేని పరిస్థితులను మనం గతంలో చూడటం జరిగింది. మొదట 6 గంటల విద్యుత్ సప్లైను మన తెలంగాణ రైతులకు సరఫరా చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు దానితో సంతృప్తి చెందక నిరంతరాయంగా 9 గంటల పాటు, అది కూడా పగటిపూట విద్యుత్‌ను సరఫరా చేసింది. గత 40 సంవత్సరాల నుండి రైతులు ఎన్నో రకాల ఇబ్బందులకు గురై, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయారు. ఆ ఇబ్బందులను తొలగించడానికి, రైతులకు నిరంతర విద్యుత్‌ను సరఫరా చేయడానికి, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎక్కడ దొరికినా సరే కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నాము. కొనుగోలు విషయంలో కూడా పారదర్శకంగా ఉన్నాము మరియు కరెంట్ ఛార్జీలు తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. మీరు కూడా సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వండి, వీలైనంత మేరకు తక్కువ ధరలకే విద్యుత్‌ను అందిస్తామని తెలుపుతున్నాను.

అదే విధంగా, షబ్బీర్ అలీ గారు అడిగిన ప్రశ్న కరెంట్ ఛార్జీల భారాన్ని ప్రజల మీద వేస్తారా అని, కరెంటుకు సంబంధించిన కొనుగోలు మరియు సప్లైకు సంబంధించిన ప్రతి విషయం ఈఆర్‌సి నిర్ణయిస్తుంది. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా వీలైనంత తక్కువ ధరలకు అన్ని వర్గాల వినియోగదారులకు అందిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు స్పష్టమైన సమాధానాన్ని ఇచ్చారు. కొద్దిగా రాజకీయంగా కూడా మాట్లాడారు. నేను అడిగేది ఏమంటే - బ్రేక్ డౌన్స్ ఏవిధంగా ఏర్పడుతున్నాయి, అవి ఇంటెన్షనల్ బ్రేక్ డౌన్సా? లేకపోతే టెక్నికల్ బ్రేక్ డౌన్సా? గతంలో డిమాండ్ ఏవిధంగా ఉంది, సప్లై ఏ విధంగా ఉంది, మొదలైన వివరాలను తెలియజేయాలి. దయచేసి ప్రజల మీద భారం పడకుండా కరెంట్ కొనుగోలుకు సంబంధించిన విషయాల మీద రెవ్యూ చేసి, చర్యలు ఏ విధంగా తీసుకుంటున్నారో తెలపాలి గానీ వ్యంగ్యంగా రూ.1/-కి వస్తే ఎక్కడైనా కొంటామని జగదీష్‌రెడ్డిగారు అంటున్నారు. అధ్యక్షా, రూ.1/-కి అని నేను అనలేదు. అసలు బ్రేక్ డౌన్స్ ఎందుకు అవుతున్నాయి, రూ.12,000 కోట్ల రుణ భారం ఎవరి మీద పడుతుంది? వినియోగదారుల మీదనే ఆ భారం పడుతుంది. ఈఆర్‌సి అంటే పైనుండి రాలేదు. వారు కూడా ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ధరలు నిర్ణయిస్తున్నారు. పీయూష్ గోయల్ గారు చెప్పినట్లు ఇంకా 10, 15 సంవత్సరాలకు సరిపోను పవర్ సప్లై ఉందన్నారు. నాకు అయితే అర్థం కావడం లేదు? కేంద్రం అబద్ధం చెబుతుందా? కరెంట్ కొనుగోలులో ఏమన్నా హిడెన్ ఎజెండా ఉందా? ఈ విషయల గురించి వివరించవలసినదిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: (ఉపాధ్యాయ నియోజకవర్గం-మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) అధ్యక్షా, నాకైతే టెక్నికల్ టర్మ్స్ తెలియవు. మా ఊరిలో అనుకున్న విషయం చెబుతాను అధ్యక్షా. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఏం చేసారో ఏమో తెలియదు గాని ఈయన వచ్చిన దగ్గర నుండి కరెంటు పోకుండా నిరంతరాయంగా కరెంట్ సప్లై అవుతుంది అని అనుకుంటున్నారు. మా విద్యుత్ శాఖ మంత్రితో చెబుతున్నా - మీరు ఎంతన్నా ఖర్చు పెట్టండి, ఎక్కడ నుండి అన్నా తీసుకురండి, కరెంట్ మాత్రం నిరంతరాయంగా సప్లై చేయాలనేదే మా ప్రజల యొక్క డిమాండ్. గతంలో సరఫరా చేయకపోతిమీ, ఇప్పుడు ఇంత కరెంట్ సప్లై ఎలా చేస్తున్నారనేది వారి అనుమానం. ఎవరు ఎలా ఉన్నా ప్రజలకు నిరంతరాయంగా కరెంట్ సప్లై చేయాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: గతం గురించి మరచిపోండి. మీ ప్రభుత్వం వచ్చి దాదాపు 31 నెలలు కావస్తున్నది... మీరు ఏం చేస్తున్నారో చెప్పండి. కరెంట్ సప్లై తక్కువగా ఉన్నది నిజమే, నేను ఇండియాలో ఉన్న హైపవర్ కమిటీలో మెంబర్‌గా ఉన్నాను. 2004-05వ సంవత్సరంలో 1,55,000 మెగావాట్ల అనుమతి ఇచ్చిన తరువాతనే 2013-14వ సంవత్సరం నుండి ఇండియాలో మిగులు కరెంట్ ఉందని పీయూష్‌గోయల్‌గారు చెప్పారు. దానికి సంబంధించి ఆన్ రికార్డ్ ఉంది. ఆయన హైదరాబాదుకు వచ్చినప్పుడు యాదాద్రి కరెంట్ చాలా ఖర్చుతో కూడుకున్నది, దానిని ఇంపోర్టెడ్ కోల్‌తో తెచ్చుకుంటున్నారు. దాని బదులు మీకు తక్కువకి సప్లై చేస్తామని దాని గురించి మా పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు చెపుతుంటే మంత్రిగారేమో, మీరు గతంలో కరెంట్ లేదు ఇప్పుడు నిరంతరంగా సప్లై చేస్తున్నాము అని చెబుతున్నారు. UPA–1, UPA–2లో దాదాపు 1,55,000 మెగావాట్లకు అనుమతి ఇవ్వడం వలన ఈనాడు దాదాపు 1,11,000 మెగావాట్ల కరెంటు రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉంది.

రెండవ అంశం ఏమిటంటే - ఒకవేళ NTPC రేటు ఎక్కువ అడిగినప్పుడు అక్కడికి మంత్రిగారి బృందంను తీసుకెళ్లండి లేదా పార్లమెంటులో దానికి సంబంధించిన ప్రశ్నలను అడగమనండి. NTPC ద్వారా ఎక్కువ రేటుకు తీసుకుంటున్నారు, బయట రూ.4/-కు దొరుకుతుంటే కేంద్ర ప్రభుత్వం ఏం సహాయం చేసినట్టు? అనే ప్రశ్న వేయండి. NTPC మా రాష్ట్రంలో మా బొగ్గుతో తయారవుతుంది, కాబట్టి మాకు తక్కువ రేటుకు కరెంట్ ఇవ్వమని అడగండి.

جناب چیئرمین (Mr.Chairman): جعفری صاحب! آپ بات کیجئے۔

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): ابھی ہمارے Leader of Opposition محمد علی شبیر صاحب نے منسٹر صاحب سے یہ پوچھا ہے کہ already تلنگانہ بننے کے بعد اور ٹی آر ایس حکومت آنے کے بعد دو مرتبہ power tariff hike ہوئی ہے۔ 2015-16 کے اندر 4.5% hike ہوئی اور اس سے آپ کو 816 کروڑ additional revenues آنے کا projection تھا اور اس کے بعد 2016-17 کے اندر آپ نے power tariff hike کیا 7.5% کے 1,524 کروڑ additional revenues آنے کے لئے۔ اب دونوں Northern and Southern دونوں Discoms نے annual revenue requirements کے filings کئے ہیں ٹی ایس ای آر سی کے پاس، جس کے اندر 2,000 کروڑ کا آپ نے power tariff hike کیا۔ اگر آپ دیکھیں تو 200 units تک آپ نے hike سے exempt کیا تھا۔ 2016-17 میں صرف سو تک کر دے۔ اب یہ سننے میں آ رہا ہے کہ 50 units سے بڑھ کر جو بھی consumption رہے گا اس کے اوپر آپ یہ tariff hike کرنے والے ہیں تو پچھلے دو سال میں آپ کو ڈھائی ہزار کروڑ کا additional burden ہوا تھا اور جاریہ سال دو ہزار اور اس کا cascading effect ہوتا ہے کیونکہ آپ نے 2015-16 میں hike کیا وہ 2016-17 کے base پر رہے گا اور اس کے بعد آپ additional کر رہے ہیں تو یہ جو hike میں cascading effect ہو رہا ہے، اس سے common لوگوں پر بہت زیادہ بوجھ پڑے گا تو اس ضمن میں آپ کیا assurance دے سکتے ہیں؟ آپ جو power subsidy دے رہے ہیں اور اس cross subsidy سے آپ زیادہ سے زیادہ revenues collect کرنا چاہ رہے ہیں۔ اگر ریاستی حکومت اپنی طرف سے subsidy amount کو بڑھا دے تو بہتر

جناب چیئرمین (Mr.Chairman): شبیر بھائی آپ co-operate کریں please، آگے بات کرنے دیجئے؟

(అంతరాయం)

శ్రీ జి. జగదీష్‌రెడ్డి: అధ్యక్షా, నేను రాజకీయంగా మాట్లాడానని ఇక్కడ ఉన్న సభ్యులకు, ప్రజలకు ఎవరికి అనిపించలేదు, వారు మాత్రం అంటున్నారు. షబ్బీర్ అలీ గారు అన్నట్లుగా ఉత్పత్తి చేసిన దానికంటే కొన్నది ఎక్కువగా ఉందని అన్నారు. ఎక్కువ రేటు ఉన్న మాట వాస్తవం. గతంలో కరెంట్ డిమాండ్ మేరకు ఇవ్వలేదు. కాబట్టి అప్పుడు ఉన్న ఉత్పత్తి మేరకే ఇచ్చారు. ఇప్పుడు డిమాండ్ మేరకు ఇస్తున్నాం కాబట్టి, కొనవలసి వచ్చింది.

మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ పియూష్‌గోయల్ గారి గురించి చెప్పారు. వారు చెప్పినది నార్త్, ఈస్ట్ కంట్రీల గురించి కావచ్చు. ఆ ప్రాంతంలో అక్కడ దొరుకుతుందేమో మనకు తెలియదు. మొట్టమొదట మనకు కారిడార్ లేదు. మళ్లీ కారిడార్ గురించి చెబితే రాజకీయం అంటారు. కారిడార్ ఎందుకు లేదు అంటే గత ప్రభుత్వాల గురించిన చర్చ వస్తుంది. నన్ను లాగుతున్నదీ వారే. రాజకీయంగా విమర్శ చేస్తున్నది వారే.. నేను వాస్తవ పరిస్థితి గురించి చెప్పాను. 2014 జూన్‌కు ముందు పరిస్థితి ఏమిటి, సమస్య ఏమిటి అన్న ప్రశ్న వేసింది వారే. స్పష్టంగా ప్రశ్నలోనే పేర్కొన్నారు. జూన్2, 2014 తరువాత ఎన్ని అగ్రిమెంట్లు అయినాయి, ఎంత పవర్ ఉత్పత్తి చేశారు,

ఎంత రేటుకు కొన్నారు... మొదలైన ప్రశ్నలు అడిగారు. నేను సమాధానాలు చెప్పాను. రాజకీయాల గురించి మాట్లాడలేదు.

మనం తీసుకున్న షార్ట్ టర్మ్స్ అన్ని కూడా 2017వ సంవత్సరం వరకే తీసుకున్నాము. ఎందుకంటే కారిడార్ మనకు అందుబాటులోకి వస్తోందని. కేంద్రప్రభుత్వం నుండి 1000 మెగావాట్ల కరెంటు తెచ్చుకోవడానికి అనుమతి వచ్చింది. కారిడార్‌కు అనుమతి వచ్చిన తరువాత తప్పకుండా కరెంటు ఛార్జీలు తగ్గించే అవకాశం ఉంది. ఈ ధరలు అనేవి ఫిక్స్‌డ్ కాస్ట్ మీదనే ఆధారపడి ఉంటాయి. ఏ కంపెనీకి ఎంత ఖర్చు అవుతుంది అనే విషయం కూడా మన దగ్గర ఉంది. రూ. 10,450 కోట్లకు NTPC నుండి కరెంటును తెచ్చుకుంటున్నాము, దాని మీద అదనంగా మరొక ట్యాక్స్ కూడా పడుతుంది. దాని ప్రకారం తీసుకున్నా మనకు దాదాపుగా రూ.4/-కు పైగానే పడుతుంది.

అంతేకాకుండా ప్రతి రోజు ఎక్స్ఛేంజీలో కొనుక్కోవడానికి అవకాశం ఉండదు. మనం 1000 మెగావాట్లు కొనాలనుకుంటే ఒకే రోజు ఎక్స్ఛేంజీలో దొరకదు. అర్ధరాత్రి రూ.2/- లకు ఇస్తామంటాడు అప్పుడు తీసుకుంటే మనకు ఉపయోగం ఉండదు. ఇప్పటికే మన దగ్గర నిన్న ఉదయం 7300 మెగావాట్ల డిమాండ్ ఉంటే నిన్న రాత్రి 2.00pmకి 4,300 మెగావాట్లకు పడిపోయింది. అంటే ఒక్కటే రోజు రాత్రి 3,000 మెగావాట్ల డిమాండ్ తగ్గింది. ఎండాకాలంలో డే టైమ్‌లో ఒక్కొక్క సారి రూ. 10/- లకు అమ్మే అవకాశం కూడా ఉంది. ఎందుకంటే మనకు అవసరం ఉంది కాబట్టి వారు అలా అంటారు. ఆ పరిస్థితి రావద్దనే ఏ ప్రభుత్వమైనా రీజనబుల్ రేట్లకు ఒకేసారి అగ్రిమెంట్ చేసుకోవడం జరుగుతుంది. కారిడార్ అందుబాటులోకి వస్తే ఛార్జీలు తగ్గే అవకాం ఉంటుందని పీయూష్ గోయల్‌గారు అన్నారు, కానీ అది సౌత్‌లో మన రాష్ట్రంలో రూ.3/- లకు దొరుకుతుందని వారు చెప్పలేదు. దేశంలో అక్కడ ఆ పరిస్థితి ఉందని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్‌లో మరొక చోట ఎక్కువ ఉత్పత్తి చేశారు నిజమే, అక్కడ ఇస్తే ఇవ్వవచ్చు. ఇక్కడ కూడా ఇవ్వమంటే ఇవ్వరు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో కూడా ఆ ధరకు ఇవ్వలేరు. స్థానికంగా దొరికే అవకాశాన్ని బట్టి ఇస్తారు.

ఇప్పటికే ఒకసారి విద్యుత్ మీద లఘు చర్చ జరిగింది. ఇంకా ఎన్ని సార్లు చర్చించడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఏదైనా రంగంలో నష్టం వచ్చే అవకాశాలు ఉంటే అవి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే తప్పకుండా దాని మీద చర్చ జరిపి సమస్యను పరిష్కరించుకుందాం. అన్ని రకాల వినియోగదారులకు వీలైనంత తక్కువ ధరలకు కరెంట్ సప్లై చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

**11.00 ఉ.** మిస్టర్ చైర్మన్ : ప్రశ్న నెం. 1477 సభ్యుడి కోరికమేరకు వాయిదా వేయడమైనది.

## ఖమ్మం జిల్లాలో అడవుల నరికివేత

ప్రశ్న నెం. 1530 (68)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) ఖమ్మం జిల్లాలో అడవులను నరకివేయడం ప్రబలమైందన్న విషయం వాస్తవమేనా?

(ఆ) జిల్లాలోని అటవి భూములు సాగుచేస్తున్న గిరిజనులను ఈ విషయంలో బెదిరిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) అయితే సంబంధితులపై తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న):- (అ) లేదండీ.

(ఆ) లేదండి

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు అన్నిటికీ లేదండీ, లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని సమాధానం చెప్పారు. రొటీన్ ప్రాక్టీస్‌లో అలా చెప్పినట్లున్నారు కాని, వాస్తవానికి పెద్ద ఎత్తున ప్రభుత్వం హరిత హారం అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది. కాని మా దగ్గర జరుగుతున్నది ఏమిటంటే ఈ కలప స్మగ్లర్లు ఇల్లందు, బయ్యారం, టేకులపల్లి, గుండాల, వాజేడు, వెంకటాపురం, మణుగూరు, చంద్రగొండ ప్రాంతాలలో టేకు, ఇతర కలప సా మిల్స్ వారితో కుమ్మక్కై, అటవీ సిబ్బందితో చేతులు కలిపి, పెద్ద ఎత్తున అడవులు నరికే కార్యక్రమం జరుగుతున్నది. పత్రికలు సాక్ష్యం. మా దగ్గర ఉన్న సమాచారం కూడా అందుకు సాక్ష్యం. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెకానిజంలో ఎక్కడో లోపం ఉంది. దయచేసి దానిని సరిచేయవలసిన అవసరం ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మరొక అంశం అటవీ భూములు అక్రమంగా సాగుచేసుకోవడం. పొరుగు జిల్లాలైన కృష్ణా, ఈస్ట్ గోదావరి మరియు వెస్ట్ గోదావరి జిల్లాలనుండి వచ్చి, అనేక సంవత్సరాల తరబడి, పోడు భూముల పేరుతో జామాయిలు, పత్తి, మొక్కజొన్న వంటి పంటలు పండించుకుంటున్నారు. అడవులను నరికి, పెద్ద ఎత్తున వారు స్థానికుల సహాయంతో సాగు చేసుకుంటున్నారు. ఈ విషయం

ప్రభుత్వ దృష్టిలో ఉందా? సమగ్ర దర్యాప్తు చేయవలసిన అవసరం ఉంది. గిరిజనులకు పాపం వారి దగ్గర ఎటువంటి పత్రాలు ఉండవు. హక్కుల గురించి వారికి తెలియదు. బడాబాబులు, బడా రైతులు ఆక్రమించుకుని, వాళ్లే ఓనర్లుగా పెత్తనం చలాయిస్తూ, వందలాది కమతాలను గుప్పిట్లో పెట్టుకున్నారు. మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దాదాపు 2,05,000 ఎకరాల భూమిని గిరిజనులకు ఇవ్వడం జరిగింది. అడవిలో వ్యవసాయాన్ని నియంత్రించవలసింది పోయి, అమాయక గిరిజనులు పాపం ఒక్కొక్క ఎకరానికి పదివేలు, ఇరవై వేలు పెట్టుబడి పెట్టుకుని సాగుచేసుకుంటుంటే, అటవీ సిబ్బంది ఒక భయానకవాతావరణం సృష్టించి, గిరిజనులు వేసుకున్న పంటలను, వారికి హక్కులు ఉన్నప్పటికీ, హరిత హారం పేరుతో వాటిని పాడు చేశారు. హక్కులు ఉన్న వారిమీద అటవీ సిబ్బంది తమ ప్రతాపం చూపిస్తున్నది. రెవిన్యూ మరియు పోలీసు సిబ్బంది కూడా గిరిజనులను చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కాని బడా బాబులు పది నుంచి యాభై ఎకరాలు ఆక్రమించి, లీజులకు ఇచ్చి, అక్రమాలకు పాల్పడుతుంటే, వారిమీద చర్యలు తీసుకోరు. కాబట్టి ఈ విషయంలో మీరు సమగ్ర దర్యాప్తు జరిపించండి. అడవులను రక్షించడమే కాదు, అమాయక గిరిజనుల యొక్క హక్కులను కూడా రక్షించినవారవుతారు. ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది, దానితోపాటు పర్యావరణాన్ని కూడా రక్షించినవారువుతారని తెలియజేస్తూ, మీ ద్వారా గౌ.మంత్రిగారి నుండి స్పష్టమైన సమాధానం వస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ జోగు రామన్న: అధ్యక్షా, గతంలో సాంప్రదాయ అడవులను ఆక్రమించిన వారికి 2006లో పట్టాలను ఇవ్వడం జరిగింది. ఆ విధంగా 13,834 ఎకరాలకు పట్టాలను గత ప్రభుత్వ హయాంలో ఇచ్చారు. ఆ తరువాత అదే విధంగా పట్టాలు ఇస్తారని RoFR భూముల పెద్ద ఎత్తున ఆక్రమణలు జరిగితే, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత అక్రమంగా అటవీ భూములను ఆక్రమించుకున్న వారి జాబితాను తయారుచేయడం జరిగింది. ఖమ్మం జిల్లాలో గతంలో దట్టమైన అడవులు ఉండేవి. రానురాను అవి తగ్గిపోతూ వచ్చాయి. ప్రస్తుతం 0.09 హెక్టార్లు మాత్రమే ఉంది. మధ్యస్తంగా ఉన్న అడవి 130 హెక్టార్లవరకు ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అటవీ భూముల ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాము. ఆ దిశలో ఇప్పటివరకు 4230 హెక్టార్ల అటవీ భూమిని ఆక్రమణదారుల నుండి వాపసు తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులు శ్రీ సుధాకర్ రెడ్డిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, అడవులను అక్రమంగా నరుకుతున్న స్మగ్లర్ల గురించి విజిలెన్సు మరియు టాస్క్‌ఫోర్స్‌ను వేయవలసిన అవసరం ఉంది. రెండవ అంశం పార్లమెంట్ చట్టం చేసిన అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించడం జరిగింది. బరాబర్ హరిత హారం చెయ్యవలసిందే. కాని జెన్యూన్‌గా హక్కులు పొందిన గిరిజనుల పొట్టకొట్టి, వారి నోరు కొట్టవద్దని మా ఉద్దేశం. మూడవ అంశం, అక్రమంగా ఆక్రమించుకున్న లీజుదారుల పై చర్యలు తీసుకోవలసి ఉంది. ఖమ్మంలో ఐదు లక్షల యాభై ఐదు వేల ఎకరాల అటవీ భూమి ఉంది. అక్కడ ఇంకా కలప నరుకుతున్నారు. నా దగ్గర సమాచారం ఉంది. కావాలంటే మీకు అందజేస్తా. కాబట్టి విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ కంపల్సరీగా ఏర్పాటు చేయాలి. Not only Khammam. ఎక్కడెక్కడ ఈ కలపను నరుకుతున్నారో అక్కడ దీనిని అరికట్టడానికి చర్యలు తీసుకోండని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న: అధ్యక్షా, అటవీ శాఖ ద్వారా ఇప్పటి దాకా striking force కావచ్చు, లేదా బేస్ క్యాంప్ కావచ్చు. అక్కడ విస్తారంగా ఏర్పాటు చేసి, గట్టి నిఘా పెట్టాము. ఏది ఏమైనా తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత విజిలెన్సు వింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. కబ్జాదారులను గుర్తించడం జరిగింది. వారి మీద కేసులు పెట్టి, చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వారు ఈ విషయంలో ప్రభుత్వానికి ఇంకా సలహాలు, సూచనలు ఇచ్చినట్లయితే వాటిని దృష్టిలో పెట్టుకుని, చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## హైదరాబాదులో పేదలకు ఐదు రూపాయలకే భోజనం

ప్రశ్న నెం.1614 (69)

సర్వశ్రీ సంకూరి రాజు, కర్నె ప్రభాకర్, డి. రాజేశ్వర్ రావు, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన సమాచార సాంకేతిక విజ్ఞాన, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాద్ జిహెచ్‌ఎంసి రూ.5/-లకే పేదలకు వేడిగా, పరిశుభ్రమైన భోజనాలను అందిస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే ప్రస్తుతం పని చేస్తున్న భోజన కేంద్రాల సంఖ్య ఎంత; ప్రతిరోజు ఎంత మంది ప్రజలు లబ్ది పొందుతున్నారు?

(ఇ) సదరు భోజన కేంద్రాలను పెంచాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా; అయితే, ఆ వివరాలు ఏమిటి?

(ఈ) సదరు ప్రయోజనం కోసం ఖర్చు చేసిన మొత్తం ఎంత?

గౌరవ సమాచార, సాంకేతిక, పురపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖల మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- (అ) అవునండీ.

(ఆ) 50 భోజన కేంద్రాలు పని చేస్తున్నాయి. 13,000 మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారు.

(ఇ) ప్రభుత్వం 09-12-2016 తేదీగల ఎం ఎ & యుడి (ఎఫ్2) శాఖ, జిఓఆర్‌టి. నెం.848లో రూ.5/-ల భోజన కేంద్రాల సంఖ్యను మరో 100కి పెంచింది.

(ఈ) జిహెచ్ఎంసి నిధుల నుండి 150 కేంద్రాల కోసం సంవత్సరం ఒక్కొంటికి రూ.39.64 కోట్లను ఖర్చు చేయడమవుతుంది.

శ్రీ కర్నె ప్రభాకర్: (నామినేటెడ్) అధ్యక్షా, పేద ప్రజల పట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు కనబరచిన ప్రేమకు కృతజ్ఞతలు. మన ముఖ్యమంత్రిగారు ప్రతి పేదవాడు మూడుపూటల భోజనం చేయాలని బలంగా కోరుకుంటారు. ఉద్యమ సమయంలో మేము ముఖ్యమంత్రిగారితో ఉన్నాము. వారితో మేము పదిహేను సంవత్సరాలు కలిసిమెలిసి గడిపాము. వారితో కలిసి భోజనం చేయని రోజు ఉండకపోయేది. వారి ఇంట్లో ప్రతి రోజూ 20, 30 మంది భోజనం చేయకుండా ఎప్పుడూ లేదు. మీరు కూడా ఆ నాడు టిఎన్జీవో నాయకుడిగా ఆ నాడు ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన ప్రతి నాయకుడు కూడా కెసిఆర్ గారింట్లో భోజనం చేసిన వారే. అంటే ప్రతి ఒక్కరూ కూడా కడుపు నిండా అన్నం తినాలనేది వారి ఆలోచన. వారి వారసత్వంగా వారి కుమారుడే ఈ శాఖకు మంత్రిగా ఉన్నారు కాబట్టి, మీ ద్వారా వారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను.

హైదరాబాద్‌లో 150 కేంద్రాల ద్వారా ఐదు రూపాయలకు పేదవాడికి భోజనం పెడుతున్నారు. ధన్యవాదాలు. అదే విధంగా అన్ని మున్సిపాలిటీలకు కూడా ఈ ప్రయోజనాన్ని విస్తరించినట్లయితే పేదలకు ఎంతో మేలు చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సంకూరి రాజు: (స్థానికసంస్థలు - రంగారెడ్డి) ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రిగారు పేదవాడికి ఐదు రూపాయలకే భోజనం పెట్టడం అభినందనీయం. సభ్యులు శ్రీ ప్రభాకర్‌గారు చెప్పిన అంశంతో నేను ఏకీభవిస్తున్నాను. ప్రతి జిల్లా కేంద్రంలో కూడా ఈ భోజన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లయితే, వివిధ పనుల కొరకు జిల్లాలకు వచ్చే సామాన్య ప్రజానీకానికి ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని మనవి చేస్తున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: (Assembly Constituency) Thank you, Chairman Sir. This program was actually started on the initiative of our Party President and Hyderabad Member of Parliament, Janab Asaduddin Owaisi. Since it is launched, it has become very popular in Hyderabad. In the present situation, I request the Hon'ble Minister through you Sir to explain that since there is lot of demand in many parts of old Hyderabad as well new Hyderabad, where this increase another 100 centers has been planned and whether any particular places have been identified. First of all, I congratulate the Minister and appreciate him for taking it forward. Right now, construction labour is in stress because of lack of work over here as most of the labours come here from Districts and remote villages. They are not able to find livelihood at this point of time and in order to help them with atleast a meal, which is a very hygienic, which is good this scheme is a very nice one. If these areas are identified, it can help a lot and probably the increase of another 100 centers will get a good name for the Government and GHMC and the Hon'ble Minister, since he has agreed to this, it can be extended to other Municipalities also if not on the larger scale.

SRI N. RAMACHANDRA RAO: What is the role of ISCON in this program?

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, పెద్ద నోట్ల రద్దు తదనంతరం ఇది చాలా ముఖ్యమైన అంశంగా నేను భావిస్తున్నాను. ఈ స్కీమ్‌ను అన్ని జిల్లా కేంద్రాలకు పొడిగించి, భోజన కేంద్రాల సంఖ్యను పెంచవలసిన అవసరం ఉంది. ఈ స్కీం 2014 ఎన్నికలకు ముందు హరే కృష్ణ మిషన్ వారి సహకారంతో మేము మొదలు పెట్టాము. మేము మంచి ఉద్దేశంతో, మా పథకం ఎలా నడుస్తున్నదో తెలుసుకోవడానికి ఆ భోజనాన్ని టేస్ట్ చేద్దామని తింటే, దాన్ని కూడా అధికార పక్షం జిహెచ్ఎంసి ఎన్నికల్లో బ్రహ్మాండంగా ప్రచారం చేసుకున్నారు. జానారెడ్డిగారు భోజనం బాగుందని ఇచ్చిన స్టేట్‌మెంటుని బాగా వాడుకున్నారు. ఎంతైనా వాళ్లు తెలివిగల వారు. కాని మానవీయ కోణంలో ఆలోచించి, ముఖ్యమంత్రిగారు అన్ని మున్సిపాలిటీల్లో అమలుచేయాలని కోరుతున్నాను. అదే విధంగా మేము చేసిన మంచిని కూడా మీరు చెప్పుకుంటూ, ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ కూడా ఇది మంచి ప్రోగ్రాం అని అభినందించినందుకు ధన్యవాదాలు. నిజంగా కూడా ఇది గొప్ప కార్యక్రమం. ప్రస్తుతం 52 సెంటర్లు నడుస్తున్నాయి. మరొక 98 కేంద్రాలను త్వరలో ప్రారంభించబోతున్నాము. మొత్తం కలిపి 150 సెంటర్లలో 15,000 మంది వరకు భోజనాలు ఏర్పాటుచేస్తున్నాము. దీన్ని దాదాపు 50,000 మందికి విస్తరించాలనే ఆలోచనలో ఉన్నాము. ఈ డీమానిటైజేషన్ తరువాత భవన నిర్మాణ కార్మికులు ఇబ్బంది పడుతున్నారనే విషయం మా దృష్టికి వచ్చింది. వెంటనే క్యాబినెట్‌లో ఒక నిర్ణయం తీసుకుని, జిహెచ్ఎంసికి తగు విధంగా సూచనలు చేయడం జరిగింది. ఈ సంఖ్య విషయంలో కూడా

آپ نے ابھی جو پوچھا identification of sites and identification of lands, this is purely a demand and supply kind of an equation. جہاں پر اس کی ضرورت ہے وہیں پر لگائیں گے ایسا نہیں کہ 150 divisions ہیں ہر division کے لئے ایک ہو ایسا نہیں ہے۔ بہت ساری جگہوں پر اس کی ضرورت نہیں ہے کہ جہاں ضرورت ہے جہاں لیبر ہے جہاں daily wage labour ہے جہاں construction workers زیادہ ہیں اس علاقے میں زیادہ لگایا جائے گا۔

అలాగే శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు భోజనం టేస్ట్ చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. బాగుందని చెప్పినందుకు కూడా ధన్యవాదాలు. మంచి పనిచేసినప్పుడు మీరు అభినందించండి. మంచి సూచనలు చేయండి. స్వీకరిస్తాము. కేంద్రాల సంఖ్యను పెంచమన్నారు. పెంచుతాము. మున్సిపాలిటీలకు విస్తరించమని కోరారు. ప్రస్తుతానికైతే మాకు ఈ ఆలోచన లేదు. కాని తప్పకుండా సానుకూలంగా పరిశీలిస్తాము.

చివరగా హరేకృష్ణ మిషన్ గురించి శ్రీ రామచంద్రరావుగారు అడిగారు. టెండర్ ప్రక్రియ ద్వారా వారిని ఎంపిక చేశాము. పఠాన్‌చెరు ప్రాంతంలో ఒక కేంద్రాన్ని వారు ఏర్పాటుచేసి, భోజన ఏర్పాట్లు చూస్తున్నారు. 'State of Art Kitchen' has been arranged and it is looking after the needs and the Greater Hyderabad Municipal Corporation is providing financial assistance to run the said facility.

మిస్టర్ చైర్మన్: ప్రశ్న నెం. 1509. సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడమైనది. స్పెషల్ మెన్షన్. శ్రీ ఎం. ఎస్. ప్రభాకర్ రావుగారు.

11.20 ఉ.

## II. సభా కార్యక్రమం

### 1. ప్రత్యేక ప్రస్తావనలు

(A) శ్రీ ఎం. ఎస్ ప్రభాకర్ రావు: (స్థానికసంస్థలు, హైదరాబాద్) అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో 1979వ సంవత్సరంలో ఒక మంచి ఉద్దేశ్యంతో, కులం, మతం, ప్రాంతం వంటి భేదాలు లేకుండా, పేదవాళ్లందరికీ కూడా ఆర్థిక సహాయం అందజేస్తూ, సెట్విన్ మినీ బస్సులను ప్రవేశపెట్టడం జరిగింది. సెట్విన్ సంస్థ వారు 75 మినీ బస్సులను కొనుగోలు చేసి వాటిని పఠాన్ చెరు, ఉప్పల్, బాలానగర్, యాదగిరి గుట్ట మరియు జహంగీర్‌పీర్ దర్గా వంటి రూట్లలో నడుపుకోవడానికి ప్రభుత్వం అనుమతించింది. 2006వ సంవత్సరంలో ఆ నాటి ప్రభుత్వం జి.ఓ. ఎం.ఎస్. నెం.19, తేదీ 24.4.2006 ద్వారా పాత బస్సులను తొలగించి, వాటి స్థానంలో వంద కొత్త బస్సులను కొనవలసిందిగా వారిని ఆదేశించడం జరిగింది. అయితే ఇందుకొరకు సెట్విన్ సంస్థకు ఎలాంటి సబ్సిడీ గాని లేదా ఆర్థిక సహాయం గాని అందజేయకపోయినప్పటికీ, వారు స్వంతంగా అప్పులు చేసి, ఒక్కొక్క బస్సును రూ.12-15 లక్షల ఖర్చుతో కొనుగోలు చేయడం జరిగింది.

ఆ విధంగా కొనుగోలు చేసిన తరువాత, ఆపరేషన్ కన్‌ఫైన్ చేసేసినారు. ఓన్లీ కోర్ ఏరియాల్లో మాత్రమే బస్సులు ఆపరేట్ చెయ్యాలి. మీరు పఠాన్‌చెరు, ఉప్పల్, బాలానగర్ వంటి రూట్లకు వెళ్లడానికి వీలేదని చెప్పి, వాళ్లని రిస్ట్రిక్ట్ చేసేసి, కేవలం కోర్ ఏరియాల్లో మాత్రమే ఆపరేట్ చెయ్యాలని చెప్పడం జరిగింది.

హైదరాబాద్ నగరంలో 1979వ సంవత్సరంలో ఒక మంచి ఉద్దేశ్యంతో, కులం, మతం, ప్రాంతం వంటి భేదాలు లేకుండా, పేదవాళ్లందరికీ కూడా ఆర్థిక సహాయం అందజేస్తూ, సెట్విన్ మినీ బస్సులను ప్రవేశపెట్టడం జరిగింది. సెట్విన్ సంస్థ వారు 75 మినీ బస్సులను కొనుగోలు చేసి వాటిని పఠాన్ చెరు, ఉప్పల్, బాలానగర్, యాదగిరి గుట్ట మరియు జహంగీర్‌పీర్ దర్గా వంటి రూట్లలో నడుపుకోవడానికి ప్రభుత్వం అనుమతించింది. 2006వ సంవత్సరంలో ఆ నాటి ప్రభుత్వం జి.ఓ. ఎం.ఎస్. నెం.19, తేదీ 24.4.2006 ద్వారా పాత బస్సులను తొలగించి, వాటి స్థానంలో వంద కొత్త బస్సులను కొనవలసిందిగా వారిని ఆదేశించడం జరిగింది. అయితే ఇందుకొరకు సెట్విన్ నుంచి ఎలాంటి సబ్సిడీ గాని లేదా ఆర్థిక సహాయం గాని అందజేయకపోయినప్పటికీ, వారు స్వంతంగా అప్పులు చేసి, ఒక్కొక్క బస్సును రూ.12-15 లక్షల ఖర్చుతో కొనుగోలు చేయడం జరిగింది.

ఆ విధంగా కొనుగోలు చేసిన తరువాత, ఆపరేషన్ కన్ఫైన్ చేసేసినారు. ఓన్లీ కోర్ ఏరియాల్లో మాత్రమే బస్సులు ఆపరేట్ చెయ్యాలి, మీరు పఠాన్ చెరు, ఉప్పల్, బాలానగర్ వంటి రూట్లకు వెళ్లడానికి వీలేదని చెప్పి, వాళ్లని రీస్ట్రిక్ట్ చేసేసి, కేవలం కోర్ ఏరియాల్లో మాత్రమే ఆపరేట్ చెయ్యాలని చెప్పడం జరిగింది. సెట్విన్ నుంచి ఎటువంటి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ లేకపోయినా, సబ్సిడీ లేకపోయినా, బస్సులను ఆపరేట్ చేస్తూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సెట్విన్ నుంచి నుంచి ఎలాంటి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ లేకపోయినా, బస్సులను ఆపరేట్ చేసే వారి నుంచి క్వార్టర్లీ పదివేల రూపాయలు వసూలు చేస్తున్నారు, అది చాలా భారం అవుతోంది. అదే విధంగా ఆర్‌టిఏ వాళ్లు సీటుకి రూ.100 నుంచి రూ.500ల వరకు క్వార్టర్లీ వసూలు చేస్తున్నారు. కాబట్టి సెట్విన్ బస్సులను ఆపరేట్ చేయడానికి పేదవాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల ఆపరేషన్‌కి సంబంధించి చుట్టుప్రక్కల ఏవైతే ఏరియాస్ ఉన్నాయో అక్కడ ఆపరేట్ చేయడానికి అనుమతి ఇవ్వాలని, ఆర్‌టిఏ వాళ్లు చార్జెస్ ఎక్కువగా వసూలు చేస్తున్నారు కాబట్టి దాన్ని తగ్గించాలని, ఏదైతే రూ.10వేలు వసూలు చేస్తున్నారో దాన్ని టోటల్‌గా ఎబాలిష్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను.

(B) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్యలో సుమారు 1.20లక్షల మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. రాష్ట్రం వచ్చి రెండున్నర సంవత్సరాలైనా వారికి సరైన సేవా నిబంధనలు లేకపోవడం వల్ల అర్హత గత వారికి ప్రమోషన్లు రావడం లేదు. బదిలీలు జరగడం లేదనే బాధ టీచర్లలో ఉంది. కాబట్టి సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, రాష్ట్రపతి ఉత్తర్వులకు సవరణలను ప్రతిపాదించిన నేపథ్యంలో, తక్షణమే ఆ సవరణలను తెప్పించి సరైన సేవా నిబంధనలు రూపకల్పన చేయాలని మీద్వారా కోరుతున్నాను. ఈ విషయాన్ని స్పెషల్ మెన్షన్ క్రింద ఇస్తున్నాను.

(C) శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, స్పెషల్ మెన్షన్ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. రామాయంపేట మెదక్ జిల్లాలో ఉంది, నేషనల్ హై వే మీద ఉంది. రామాయంపేటలో రెవెన్యూ డివిజను కావాలని అఖిలపక్షకమిటీ వాళ్లు 97 రోజులు నుంచి ధర్నాలు, రిలే హంగర్ స్ట్రైక్ చేస్తున్నారు. త్వరలో వంద రోజులు పూర్తి కాబోతోంది. వాళ్లు ప్రతిరోజు చేగుంట నుంచి మొదలుపెట్టి రామాయంపేట నేషనల్ హై వే మీద ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నాలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలా చోట్ల కొత్త మండలాలు కావాలని అడుగుతున్నారు. రెవెన్యూ డివిజన్లు కావాలని అడుగుతున్నారు. బాన్సువాడ జిల్లా కావాలని అడుగుతున్నారు. ఇప్పటికే 31 జిల్లాలు అయిపోయాయి. రెవెన్యూ మినిస్టర్ గారు, గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని తదుపరి పరిశీలన చేయడానికి ఒక కమిటీని వేస్తారా, లేక దానికి ఫుల్‌స్టాప్ పెడతారా ఏదో ఒకటి చేయండి. ప్రతిరోజూ ఏదో ఒక మండలంలో ధర్నాలు చేస్తూ ట్రాఫిక్ జామ్ చేస్తున్నారు. ఇప్పటికే 97 రోజులు అయిపోయింది, రేపు ఎల్లుండి ఉంటే వంద రోజులు పూర్తవుతుంది. కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలు, కొత్త జిల్లాలు కావాలని డిమాండు వచ్చినప్పుడు మంత్రివర్గంలో ఉండే సీనియర్స్ అక్కడికి వెళ్లి, అఖిలపక్ష కమిటీని పిలిపించి మాట్లాడితే బాగుంటుంది. ఈరోజు కూడా వాళ్లు ధర్నా చేస్తున్నారు. నేను కామారెడ్డి, నిజామాబాదుకి వెళ్లాలంటే చేగుంట, రామాయంపేట మీదనే పోవాలి. ప్రతిచోటా ధర్నాలున్నాయి, ప్రభుత్వం దాన్ని పాలసీగా తీసుకొని వాటికి ఫుల్‌స్టాప్ పెట్టి వాళ్లతో చర్చించాలని మీద్వారా గవర్నమెంటుని డిమాండు చేస్తున్నాను.

## 2. వాయిదా ప్రతిపాదన :

మిస్టర్ ఛైర్మన్ః మహ్మద్ అలీ షబ్బీర్ మరియు ఇతరులు ... 2015 - 16 సంవత్సరానికి యస్సీ, యస్టీ, బిసి మరియు మైనారిటీ లబ్దిదారులకు సబ్సిడీ మరియు మార్జిన్ మనీ మంజూరు చేసినా బ్యాంకులు విడుదల చేయకపోవడం, 2016-17 కాలానికి అనేక పథకాలు ప్రారంభించడానికి మంజూరు చేయకపోవడం వల్ల పథకాలు మొదలుపెట్టని విషయాన్ని చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనని తిరస్కరించడమైంది.

టీ విరామం కొరకు సభను పదిహేను నిముషాలు వాయిదా వేయడమైంది.

(The House then adjourned at 11.25 a.m. for 15 minutes for tea break)

**12.00 మ.** ( తేనీటి విరామానంతరం తిరిగి సభ 12.00గం.లకు ప్రారంభమయింది)

## III. లఘు చర్చ :

## తెలంగాణకు హరిత హారం

మిస్టర్ ఛైర్మన్ : అటవీ శాఖ మాత్యులు శ్రీ జోగు రామన్న గారు తెలంగాణకు హరిత హారం అనే లఘు చర్చకు సంబంధించిన వివరాలను వివరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పడిన తరువాత మన ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని తెలంగాణకు హరిత హారం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అంతకుంటే ముందు

ఏదైతే చైనా దేశంలో Green wall of China అని, బ్రెజిల్ దేశంలో One billion trees for Amazon అని బ్రెజిల్ దేశంలో చేపట్టిన కార్యక్రమాల తరువాత మూడవ అతి పెద్ద గొప్ప కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకోవడం జరిగింది.

భూగోళం మీద గ్రీన్ కవరేజీ ఆవశ్యకత దృష్టిలో ఉంచుకుని దాన్ని మరింతగా పెంచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమం చేపట్టింది. మూడవ అతి పెద్ద మానవ ప్రయత్నంగా దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని ప్రతిష్టాత్మక కార్యక్రమంగా తెలంగాణకు హరితహారం కార్యక్రమం నిలిచినది. జాతీయ అటవీ విధానం(1988)ను అనుసరించి రాష్ట్రంలో ప్రస్తుతమున్న 24శాతం గ్రీన్ కవర్‌ను 33శాతానికి పెంచడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. అందుబాటులో వున్న ఖాళీ ప్రదేశాలు అటవీ ప్రాంతాలలో మొక్కలను నాటడం ద్వారా అంతరించి పోయిన అడవులను పునరుద్ధరించడం, సామాజిక అడవులను పెంచడం ద్వారా భూగోళం మీద పచ్చదనం ఫరిడవిల్లేలా చేయవచ్చును.

తెలంగాణకు హరితహారం పథకం ద్వారా రాష్ట్రంలో 230.00కోట్ల మొక్కలను నాటే లక్ష్యాన్ని ప్రభుత్వం రూపొందించింది. ఇందులో 120కోట్ల మొక్కలను గుర్తించబడిన అటవీ ప్రాంతాలకు అవతలివైపున నాటాలని నిర్ణయించడం జరిగింది. 10.00కోట్ల మొక్కలను HMDA GHMC పరిధి లోపల, మిగిలిన 100.00కోట్ల మొక్కలను అటవీ పునర్జీవనం కార్యక్రమం ద్వారా అంతరించిపోతున్న అడవులకు తిరిగి ప్రాణం పోయాలని నిర్ణయించడం జరిగింది.

ప్రతి గ్రామానికి 40వేల మొక్కలను నాటడం ద్వారా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రతి సంవత్సరానికి గాను 40లక్షల మొక్కలను నాటడం ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం నిర్ణయించుకున్నది.

2014-15 సంవత్సరానికి గాను ఇప్పటికే 38.63కోట్ల మొక్కలను 3,899 నర్సరీల ద్వారా పెంచి నాటేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి అమలు పరిచింది రాష్ట్రప్రభుత్వం. తెలంగాణకు హరితహారం కార్యక్రమం జులై 3, 2015 నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభమైంది. వాతావరణం అనుకూలించక పోవడంతోపాటు అనావృష్టి పరిస్థితుల కారణంగా 2015 సంవత్సరంలో కేవలం 15.86 కోట్ల మొక్కలను మాత్రమే నాటడం జరిగింది.

2015-16 సంవత్సరంలో అటవీ శాఖ ద్వారా రూ.183.60కోట్లు ఖర్చు చేసి అడవుల పునర్జీవన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. నర్సరీలు పెంపకం ద్వారా మొక్కలు నాటడం కోసం గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రూ.365.05 కోట్లను ఖర్చు చేయడం జరిగింది.

2016 సంవత్సరానికి గాను హైదరాబాద్ విజయవాడ రహదారి పొడవునా మొక్కలు నాటే కార్యక్రమాన్ని తేది.8.7.2016 నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సంవత్సరం వాతావరణం అనుకూలించడంతోపాటు చాలినంత వర్షాలు పడడం ద్వారా పెద్ద ఎత్తున 31.60 కోట్ల మొక్కలను నాటడంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి ఫలించింది.

2016-17 సంవత్సరానికి గాను అటవీ శాఖ రూ.155.00 కోట్లను ఖర్చు చేయగా, గ్రామీణాభివృద్ధి సంస్థ రూ.250.00 కోట్లను ఖర్చు చేసింది. పంచాయితీ రాజ్ రోడ్లు రాష్ట్రీయ జాతీయ రహదారుల పొడవునా అనేక రకాల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఓ పండుగలా ఓ యుద్ధంలా చేపట్టిన ప్రజలు తెలంగాణ వ్యాప్తంగా పాల్గొన్నారు. వీరితో పాటు ప్రభుత్వాధినేతలు ప్రజాప్రతినిధులు, అందరూ పాల్గొని విజయవంతం చేశారు. గ్రామ సర్పంచ్ ఛైర్మన్‌గా గ్రామ పంచాయితీ హరిత రక్షణ కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాల స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేవారు. అందుబాటులో వున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం జరిగింది. జియో ట్యాగింగ్ పద్ధతిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగింది. కల్లుగీత వృత్తి దారుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకుని దాదాపు 5కోట్ల ఈత మొక్కలను రాష్ట్ర వ్యాప్తంగా నాటేందుకు ప్రణాళికలను రూపొందించడం జరిగింది. ఈ దిశగా 2016-17 సంవత్సరానికి గానూ, 50లక్షల ఈత మొక్కలను ఇప్పటికే నాటడం జరిగింది. మరో 2.50 కోట్ల ఈత మొక్కలను పెంచడం జరుగుతున్నది.

తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మరింత విజయవంతం చేసే దిశగా తెలంగాణ హరిత మిత్ర అవార్డులను ప్రభుత్వం ప్రకటించింది. ఈ సంవత్సరం పంద్రాగస్టు వేడుకల సందర్భంగా మొదటి సంవత్సరపు అవార్డులను ప్రభుత్వం పంపిణీ చేసింది.

ప్రకృతిలో భాగమై జీవించాల్సిన మనిషి రోజురోజుకూ పచ్చదనానికి దూరమైపోతున్నడు. తన చుట్టూ ఓ కాంక్రీట్ జంగిల్ని నిర్మించుకుని తన ఆరోగ్యాన్ని గాలికి వదిలేస్తున్నడు, ఈ నేపథ్యంలో

గతాన్ని మనం పునరావలోకనం చేసుకుని పోగొట్టుకుంటున్న పచ్చదనాన్ని తిరిగి నెలకొల్పేందుకు కృషిచేయాల్సిన అత్యవసరస్థితిలో వున్నాం. మన సంతానానికి మనం ఇచ్చే వారసత్వ సంపద భవంతులు, ఆస్తులు కాదనే సంగతిని గుర్తిద్దాం.

పచ్చని చెట్లతో కూడిన పరిసరాలను భవిష్యత్తు తరాలకు బహుమతిగా అందచేయాలనేదే తెలంగాణ ప్రభుత్వ ప్రగాఢ ఆకాంక్ష. ఇటువంటి చారిత్రక కార్యానికి బృహత్ యజ్ఞానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిలో పౌరులందరూ తమ వంతు సహకారాన్ని నిరంతరం కొనసాగిస్తారనే విశ్వాసంతో ప్రభుత్వం వున్నది. చిన్నా పెద్ద అనే భావన లేకుండా ముక్కోటి తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం. తెలంగాణ హరితహారం తెలంగాణ తల్లి మెడలో ప్రకృతి హారంగా నిలుస్తుందని ఆశిద్దాం.

మిస్టర్ ఛైర్మన్ : తెలంగాణకు హరిత హారం లఘు చర్చలో పాల్గొనవలసిందిగా శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ గారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : లఘు చర్చలో భాగంగా తెలంగాణకు హరిత హారం విషయంపై మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా హరితహారం మీద మాట్లాడేముందు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఏవైతే అంశాలు చర్చించాలని నిర్ణయించుకున్నమో అవి ముందే లిస్టు అవుతుండేవి. ఇప్పుడేమో, తెల్లవారి ఏ అంశం సభలో చర్చకు వస్తుందనేది మాకు ముందురోజు రాత్రి వరకు తెలియడం లేదు. సభలో చర్చించే అంశం ముందే తెలిస్తే సభలో మాట్లాడే సభ్యులకి గానీ, మాకు గానీ కొంత ముందస్తు సమాచారం తీసుకొని ప్రభుత్వానికి కొన్ని సలహాలు, సూచనలు ఇచ్చేందుకు బాగుంటుంది. దయచేసి బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఏవైతే అంశాలు చర్చించామో, ఆ అంశాలపై ఐదు రోజుల షెడ్యూల్ మాకు ఇచ్చేస్తే అంశాల వారీగా ముందస్తుగా ప్రిపేరయి, ప్రభుత్వానికి మంచి సూచనలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా Health and Education మీద తీసుకుంటే బాగుండేది. హరిత హారం మీద తీసుకున్నారు. దానికి మాకు అభ్యంతరం ఏమీ లేదు. కానీ, మేము తమరికి సమర్పించిన అంశాల్లో ఏ, ఏ అంశాలు చేపడుతున్నారనే విషయం ముందే ఫైనల్ చేస్తే బాగుండేదని మీకు మనవి చేస్తున్నాను.

తెలంగాణకు హరిత హారం ఒక మంచి కార్యక్రమం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గానీ, అంతకుముందు బ్రిటీష్ ప్రభుత్వం ఉన్నప్పటి నుండి గానీ దేశంలో పచ్చదనాన్ని పెంచాలని ప్రతి ప్రభుత్వం పని చేస్తూనే వచ్చింది. హరిత హారంలో భాగంగా ప్రభుత్వం 230కోట్ల మొక్కలను నాటాలనే లక్ష్యం పెట్టుకుంది. కానీ, గత సంవత్సరం 2015లో 15కోట్ల మొక్కలు నాటినప్పటికీ, సమయానికి వర్షాలు సరిగ్గా పడకపోవడం వల్ల అనుకున్న లక్ష్యానికి చేరలేక పోయారన్నారు. అలాగే 2016లో సుమారుగా 31కోట్ల మొక్కలు నాటామని ప్రభుత్వం తెలియజేస్తోంది. ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు గౌరవ మంత్రి వర్యులు అధికారులకి ఆదేశాలు ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో పని జరగడం లేదు.

ఉదాహరణకు గౌరవ ముఖ్యమంత్రి గారు 2015లో కామారెడ్డి కళాశాలలో మొక్కలు నాటడం జరిగింది. ఇప్పుడు అందులో పది శాతం మొక్కలు కూడా లేవు. రీసెంట్‌గా కలెక్టర్ కార్యాలయం ఇనాగ్యురేషన్‌కి వెళ్లినప్పుడు పరిశీలించడం జరిగింది. ఎందుకంటే, అక్కడ వాటికి రెగ్యులర్‌గా నీటిని పోయడానికి ఎవరికీ కాంట్రాక్ట్ ఇవ్వలేదు. రెండు, మూడు రోజులైతే అధికారులు గానీ, విద్యార్థులు గానీ పోస్తారు. రెగ్యులర్‌గా నీటిని పోయాలంటే ఎవరూ పోయరు. ప్రభుత్వ పబ్లిసిటీ ఎక్కువ అవుతోంది, నిధులు వృథా అవుతున్నాయి, చెట్లు మాత్రం పెరగడం లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు నాటిన చెట్లకే నీరు లేదు. మిగతా చెట్లకు నీటిని ఎవరు పోస్తారు.

అధ్యక్షా, మొక్కలు నాటడం కోసం 2015-16 సంవత్సరానికి 365కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, 2016-17కి గాను 250కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ప్రభుత్వం చెబుతోంది. మన దగ్గర ఇంకుడు గుంతలు తవ్వాలని తమరు ఆదేశాలిచ్చారు. నిన్న కూడా నేను సమాచారం తీసుకుంటే, ఉదాహరణకు మాచారెడ్డి మండలంలో జూలై 25 నుండి ఇప్పటివరకు దాదాపు ఐదారు మాసాల్లో ఇంకుడు గుంతలు త్రవ్విన వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, మొక్కలు నాటే కార్యక్రమంలో ఇంకుడు గుంతలు త్రవ్వే కార్యక్రమం లేదని గౌరవ సభ్యులకి మనవి చేస్తున్నాను. హరిత హారం కార్యక్రమంలో నిధులు చెల్లించకపోవడం అనేది ఎక్కడా లేదు, ఇప్పటివరకు ఎక్కడా పెండింగ్ లేకుండా దాదాపు రూ.280కోట్లు చెల్లించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు పెండింగ్ ఏమీ లేదని చెబుతున్నారు. కానీ, ఇప్పటివరకైతే ఆ గ్రామాలకు గానీ మండలాలకు గానీ నిధులు అందలేదు. ఎక్కడైతే మొక్కలకు నీరు పోసి మొక్కలను కాపాడాలని అనుకుంటున్నారో అది కూడా జరగలేదు. దాంతో ప్రభుత్వం ఏ లక్ష్యం అయితే పెట్టుకుందో అది చేరుకోవడం లేదు. ఈ సంవత్సరం కొద్దిగా వర్షాలు పడినప్పటికీ జూన్, జూలైలో పడితే బాగుండేది. కానీ, సెప్టెంబర్,

అక్టోబర్‌లో మాసాల్లో పడడం వల్ల అప్పటివరకు ఎన్ని మొక్కలు నష్టపోవాలో అన్ని మొక్కలు నష్టపోవడం జరిగింది.

చెట్లు నాటే కూలీలకు మరియు చెట్లు పెరిగేట్లుగా మెయింటనెన్స్ చేసే వారిని నిధులు అందడం లేదని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అలాగే నర్సరీల నుండి నాణ్యమైన మొక్కలు ఇవ్వడం లేదు, అడిగిన మొక్కలు అందజేయడం లేదు.

ساگوان کہاں لگا؟ ساگوان کے لئے کیا وہ ریگڑی کی زمین ہے، کیا وہ لال زمین ہے، وہ کون سی زمین ہے؟ اگر درخت لگانے سے اس کاشت کار کو فائدہ ہو سکتا ہے، جہاں پانی کم ہے تو وہاں کون سا درخت لگانا چاہئے؟ زمین میں اگر پانی زیادہ ہے، وہاں کون سا درخت لگانا ہے؟ اس پر بھی توجہ دینا ضروری ہے، کیونکہ جب ہم چار سو کروڑ خرچ کر رہے ہیں تو کم از کم آپ کے زرعی کے آفیسرس کو کسان کو بولنا چاہئے کہ تمہاری زمین اس قسم کی ہے، اس کے لئے تم یہ درخت لے جاؤ۔ یہ ساگوان یہاں نہیں لگے گا، یہاں لگے گا۔ یہ جو دوسرے درخت ہیں جنگلی کا درخت ہے یا اور کوئی درخت ہے تو Forest Department اور زرعی والے آفیسرس کو ٹریننگ دے کر زرعی کی وہی جگہ لگائیے۔ جہاں آپ کا عادل آباد ہے، عادل آباد میں آپ کے جنگلات میں ساگوان ہو سکتا ہے، وہاں ساگوان زیادہ لگائیے۔ نظام آباد ضلع میں کونسا درخت اچھا لگ سکتا ہے جس سے کسان کو 6-10 سال میں فائدہ ہو سکتا ہے، آپ وہ درخت لگانے کے لئے کوشش کیجئے لیکن ۔۔۔

కానీ, అందరికీ ఒకటే రకమైన చెట్లు పంపిణీ చేసి రోడ్లమీద నాటుతున్నారు. వాటిని పశువులు తినేస్తున్నాయి, వాటిని కాపాడేవారు ఎవరూ లేరు, వాటికి నీరు పోసేవారు ఎవరూ లేరు, నీరు పోసే కాంట్రాక్టరుకి డబ్బులు రావడం లేదు. ఇలాంటి వాటిలో కూలీలకు రెగ్యులర్‌గా డబ్బులు చెల్లించాలి.

కార్యక్రమం మంచిదైనప్పటికీ Operation success, patient died అన్నట్లుగా ఉంది. ప్రభుత్వం ఇంప్లిమెంటేషన్‌లో విఫలమైందని, ప్రజల నిధులు వృథా కాకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీద్వారా ప్రభుత్వానికి కోరుకుంటున్నాను.

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, ఎల్ఓపి గారు చాలా అనుభవం ఉన్న నాయకులు. కార్యక్రమం ఎక్కడ బాగా లేదో ప్రత్యేకంగా ఏ ప్రాంతంలో బాగా లేదో తెలియజేస్తే బాగుంటుందని కోరుతున్నాను. సెప్టెంబర్, అక్టోబరు మాసం నుండి చెట్లకు నీరు పోసే విషయంలో గానీ, వాటిని కాపాడటం విషయంలో గానీ ప్రతి నాలుగు కిలోమీటర్లకు ఒకవాచర్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. వాటికి నీరు పోస్తున్నాము. వాటిని కాపాడుకుంటున్నాము. ఎక్కడా కూడా మెయింటనెన్స్‌లో సమస్యలు లేవు. అందులో ఎక్కడా పర్యవేక్షణా లోపం లేదు. రాష్ట్రం మొత్తంమీద సర్వే నివేదికలు కూడా 85శాతం బాగున్నాయని తెలియజేసినట్లుగా ఉన్నాయి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, కామారెడ్డి జిల్లాలోని, మాచారెడ్డి మండలానికి జూలై 25 నుండి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రాలేదు. కామారెడ్డి కళాశాలలో గౌరవ ముఖ్యమంత్రి గారు నాటిన మొక్కలను కూడా పరిశీలించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**12.00 మ.** శ్రీ పూల రవీందర్ : (ఉపాధ్యాయ నియోజక వర్గం-వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) అధ్యక్షా, తెలంగాణ హరితహారం మీద మాట్లాడే అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మన తెలంగాణ రాష్ట్రంలోని గౌరవ ముఖ్యమంత్రి గారు ఏ కార్యక్రమం తీసుకున్నా అది తెలంగాణ ఉద్యమాన్ని మరిపించే విధంగా తీసుకోవడం జరుగుతుంది. ఈ చెట్లు, అడవుల విషయంలో బాగా అవగాహనతో ఉన్నటువంటి గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక్కటే స్లోగన్ చెప్పారు. కోతులన్నీ అడవులను వదిలిపెట్టి గ్రామాలకు వస్తున్నాయి. దీనికి కారణం వానలు లేకపోవడం. దీనికి గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన స్లోగన్ "వానలు వాపస్ రావాలి, కోతులు వాపస్ పోవాలి" అని చెప్పడం జరిగింది. ఈ స్లోగన్‌తో దేశం మొత్తం యొక్క దృష్టిని ఆకర్షించారు. భారతదేశంలోనే మూడవ అతి పెద్ద మానవ ప్రయత్నం ఈ పచ్చదనం కార్యక్రమం. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగింది.

(గౌరవ డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)

అదేవిధంగా ఖాళీగా ఉన్నటువంటి ప్రదేశాలలో ఏ విధంగా చెట్లను నాటాలి, అటవీ ప్రాంతాలు ఎంత వరకు ఉండాలి, ఎంత తక్కువ ఉన్నాయి, ఏ విధంగా ఆ పర్సంటేజ్‌కి రీచ్ కావాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ప్రధాన ధ్యేయంగా పెట్టుకోవడం జరిగింది. ఆ బాధ్యతలను మన మంత్రిగారు భుజాన వేసుకోవడం జరిగింది. అంతకు ముందు నాగార్జునసాగర్‌లో ఒక క్రీడా కార్యక్రమానికి వెళ్లినప్పుడు, అక్కడ అటవీ అధికారులకు పిలిపించి ఆ ప్రాంతంలో చెట్లను నాటే కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈరోజు 33 శాతం ఉండవలసినటువంటి అడవులు, 24 శాతమే ఉన్నాయి. ఇది కూడా వార్తా పత్రికలలో వచ్చి ప్రకటన మాత్రమే. వేరు వేరు జిల్లాలను తీసుకున్నట్లయితే నల్గొండ జిల్లాలో 24 శాతం వార్తా పత్రికలకే పరిమితమైంది. 5 శాతం మాత్రమే ఫీల్డులో ఉంది. అంటే ఇటువంటి హీనమైన స్థితిలో మన చెట్ల పెంపకం ఉందంటే, 33 శాతం నుండి 5 శాతానికి పడిపోవడం జరిగింది. దీనికి కారణమేంది, ఎందుకు ఇలాంటి పరిస్థితి ఎదురైందని గౌరవ సభ్యులందరూ ఒకసారి ఆలోచన చేయాలి.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని సాధారణంగా తీసుకుంటే మనం 33 శాతానికి చేరుకోలేమని కాబట్టి ఉద్యమంలాగానే చేయాలని అనడం జరిగింది. అలాగే మిషన్

కాకతీయ అయినా, మిషన్ భగీరథ అయినా ఏ కార్యక్రమం తీసుకున్న ప్రజలను భాగస్వాములను చేస్తేనే విజయవంతమవుతుందని వారి ప్రధాన ఉద్దేశ్యం. మిషన్ కాకతీయ పథకంలో ప్రజాప్రతినిధులు, ముఖ్యమంత్రిగారితో సహా తట్ట పట్టుకొని చెరువులలో పూడిక తీయడం జరిగింది. అలాగే హరితహారం కార్యక్రమంలో కూడా ముఖ్యమంత్రిగారే స్వయంగా జూలై 7వ తేదీ 2016 సంవత్సరం నుండి హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే నేషనల్ హైవే నెం.9 మీద ప్రజలు, స్కూలు పిల్లలు పాల్గొనడం మరియు ప్రజాప్రతినిధులందరినీ కిలో మీటరు ఒకరికి మొక్కలను నాటే బాధ్యత అప్పగించడం జరిగింది. అదేవిధంగా వేరు వేరు శాఖలైన డిఆర్‌డిఏ కు కొన్ని, అటవీశాఖకు కొన్ని మొక్కలను శాఖల వారీగా పంపకాలు చేసి, వాటిని సంరక్షించే బాధ్యతను అప్పగించడం జరిగింది. ఈ విధంగా ఎంతో చిత్తశుద్ధితో గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ మంత్రి గారు ముందుకు తీసుకెళుతున్నారు అనడానికి ఇదొక నిదర్శనం.

అలాగే ఐదు సంవత్సరాలలో 230 కోట్ల మొక్కలనే పెంచే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ప్రతి గ్రామంలో సంవత్సరానికి 40,000 మొక్కలను నాటాలి. గ్రామ పంచాయతీలో ఆ కార్యక్రమానికి ఒక కమిటీ వేసి ఛైర్మన్‌గా సర్పంచ్‌ని నియమించి మొక్కలను నాటడమే కాకుండా సంరక్షణ కూడా చూసుకోవాలని ఆ కమిటీలకు అప్పగించడం జరిగింది. ఇవ్వాళ గ్రామాలకు వెళ్లి చూసినప్పుడు నాటిన ఆ మొక్కలను పశువులు తినకుండా చుట్టూ ముళ్ల కంపను పెట్టి, ట్యాంకర్లతో నీరు పోస్తున్నారు. ఇలా చాలా పకడ్బందీగా ఈ కార్యక్రమం ముందుకు వెళుతుంది.

ప్రతి నియోజకవర్గంలో 40 లక్షల మొక్కలను ప్రతి సంవత్సరం నాటే విధంగా ఆ నియోజకవర్గ ఎంఎల్ఏ గారికి బాధ్యతను అప్పగించి ముందుకు తీసుకెళ్లడం జరుగుతోంది. ఈ విధంగా మన ప్రభుత్వం చాలా కష్టపడి అటవీ ప్రాంతాన్ని పెంచుకునే విధంగా ప్రయత్నం చేస్తోంది. 2015 సంవత్సరంలో 3,899 నర్సరీల ద్వారా సామాజిక అడవులను పెంచాలనే ఉద్దేశ్యంతో 38,000 కోట్ల మొక్కలను నాటే విధంగా టార్గెట్ పెట్టుకోవడం జరిగింది. కానీ 2015 సంవత్సరంలో వర్షాలు లేకపోవడం వల్ల 15 కోట్ల మొక్కలను మాత్రమే నాటడం జరిగింది. ఈ సంవత్సరం డిఆర్‌డిఏ శాఖ నుండి సుమారు రూ.365 కోట్లు ఖర్చు పెట్టి అటవీశాఖ నుండి రూ.183 కోట్లు ఖర్చు పెట్టి సామాజిక అడవులను పెంచే కార్యక్రమం తీసుకోవడం జరిగింది.

ఈ సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు నేషనల్ హైవే మీద ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా తీసుకోవడం, అందుకు వరుణ దేవుడు కూడా కటాక్షించడం, బ్రహ్మాండంగా వర్షాలు పడడం జరిగింది. 2016 సంవత్సరంలో దాదాపుగా 31 కోట్ల మొక్కలను నాటే విధంగా లక్ష్యానికి చేరుకోవడం జరిగింది. రెండు సంవత్సరాలలోనే కొన్ని కోట్ల మొక్కలను నాటుకుంటూ ముందుకెళుతున్నాం. ఇదే పద్ధతిలో 2016-17 సంవత్సరం నుండి అటవీశాఖ నుండి రూ.155 కోట్లు, డిఆర్‌డిఏ నుండి రూ.250 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది. గతంలో ఎప్పుడూ కూడా పచ్చదనాన్ని పెంచుకోవడం కోసం ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని కోట్ల రూపాయలను ఖర్చు చేసిన దాఖలాలు లేవు. ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామస్తులందరినీ గ్రామ పంచాయతీకి తీసుకొచ్చి మనిషికి ఒక మొక్కను ఇచ్చి, ఇంటింటికి మొక్కను నాటే విధంగా గ్రామం మొత్తం పచ్చదనం పెంచుకునేటట్లు చేయడం జరుగుతుంది.

అలాగే పాఠశాలల్లో, కళాశాలల్లో, అన్ని ప్రభుత్వ శాఖలలో ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ ఆయా శాఖలకు బాధ్యతను అప్పగించడం జరిగింది. దాదాపు రెండు దశాబ్దాల కాలంలో గతంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి పని రెండు సంవత్సరాలలో మన తెలంగాణ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ఒక లక్ష్యంతో ముందుకు తీసుకెళ్లడం జరుగుతోంది. అదే పద్ధతిలో ఐదు కోట్ల ఈత మొక్కలను నాటే కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం చెరువు కట్టల మీద 50 లక్షల ఈత మొక్కలను నాటడం జరిగింది. మరొక రెండున్నర కోట్ల మొక్కలు నర్సరీల ద్వారా పెంచుతున్నాం. ఏ ప్రభుత్వ ఉద్యోగులైతే ఈ కార్యక్రమానికి పూర్తిగా చేదోడు, వాదోడుగా సహకారమందించి 24 గంటలు కష్టపడి పని చేస్తున్నారో వారికి 26వ తేదీ జనవరిలో గాని, 15వ తేదీ ఆగస్టులో గానీ 'హరితమిత్ర' అనే అవార్డును ప్రకటిస్తారు. ఈ విధంగా పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నాం.

అదేవిధంగా మిషన్ కాకతీయ ద్వారా చెరువులలో పూడిక తీయడం వలన బ్రహ్మాండంగా జలకళ వచ్చింది. హరితహారం ద్వారా మొక్కలను నాటడం వల్ల రెండవ సంవత్సరం మంచి ఫలితాలు వచ్చాయి. ఈ తెలంగాణ హరితహారం ద్వారా మన భావితరాలకు పచ్చదనంతో కూడిన పరిసరాలను అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ముందుకు తీసుకెళుతున్నారు.

గతంలో చెట్లను నాటడం నామమాత్రంగానే జరిగింది. ఎక్కడ సంరక్షించబడలేదు. పైసలు ఖర్చయినాయి, పేపర్ వర్క్ అయింది కానీ, క్షేత్రస్థాయిలో వర్క్ కాలేదు అధ్యక్షా. ఈ రెండు సంవత్సరాలలో ఈ కార్యక్రమం బ్రహ్మాండంగా ముందుకెళుతుంది. అందుకు

నిదర్శనమే ఈ వర్షాలు అని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: (Assembly Constituency) Thank you, Chairman Sir for giving an opportunity to speak on the 'Haritha Haaram' program launched by the Telangana Government. The main aim behind this Haritha Haaram program is the forest cover, which is now, at this point of time is 24% to increase this forest cover, green cover all over the State of Telangana and to achieve 33%, which program has been started by our Hon'ble Chief Minister. I hope that this program as put up by the Government will go forward and we hope for very good results.

Under this program, it is said that 230 Crores seedlings would be planted and out of that around 120 crores seedlings will be planted outside the notified forest area i.e. 10 crores within HMDA and GHMC area and balance 100 crores will be achieved through rejuvenation of degraded forests. All this information which has been provided to us and the cost of this particular project etc., put together and it is a very good program that has been taken up by the Government. I congratulate Sri K. Chandrasekhar Rao Saab's Government for this.

As regards importance of this project is basically, now we are living in a world where we only talk about the advancement, development and at the same time, we are not looking at the aspect as to at what cost this development is coming. Over the years, there has been lot of deforestation. Our Hon'ble Minister for Forest is also from Adilabad and Adilabad area has always been famous for forests. But, in Adilabad also

کافی کچھ deforestation ہو گیا ہے over the years, and Hon'ble Minister of Forests is here.
He is also from Adilabad, and Adilabad has always been famous for its
forests. آج عادل آباد میں بھی اتنے برسوں میں جنگلات کے ساتھ جو تباہی ہوئی ہے، اس کے بعد آج یہ پروگرام بے حد ضروری
تھا۔ GHMC limits میں بھی اگر ہم دیکھیں کہ surroundings of Hyderabad, Hyderabad city itself
was a lot greener, اس میں کافی فرق آیا ہے چونکہ development ہوا ہے، widening of roads ہوئی ہے،
long time back, we used to see, trees used to be planted on both sides of the
road. صاحب! اس میں آپ نے یہ جو plantation کیا ہے، اس میں میں ایک چیز point out کرنا چاہوں گا۔ جہاں تک
ہمارے پاس شہر کا سوال ہے بڑی سڑکیں ہیں، کافی ٹرافک ہوتی ہے، a lot of pedestrianization has also
been done، لوگ یہاں پر آتے جاتے ہیں، protection has not been given to all these plants
یہ سب تمام جگہوں پر which have been planted on the roads, lanes and bylanes.
ہے۔ Earlier we used to see proper protection for these plants. تو شہر کے اندر یہ کرنا چاہئے کہ
آج جو project شروع کئے ہیں، اس کے results کو achieve کرنے کے لئے all these plants should
survive. اگر یہ survive نہیں ہوں گے تو eventually آپ کا پروگرام success نہیں ہوگا۔ صاحب اس میں
problem کیا ہو رہا ہے۔۔۔

Sir, as we know trees and plants are the source of oxygen. Acting on enormous carbon sing that's what trees does as they soak up carbon dioxide from air and produce life giving oxygen in return. In fact middle size tree, it gives enough oxygen for one person to survive. These are scientific findings. So, there is importance of one tree atleast in urban life. Now, in Delhi we see lot of pollution. So also in China, I think, which is advanced country, there is lot of industrial pollution and the air is polluted and we are breathing it, that is what we are going to face. The time at which this project has been taken-up by the Telangana State, I think, this program should be made successful at any cost and this apart,

اس کے جو side effects ہو رہے ہیں، climate change ہو رہا ہے، we used to see monsoon in the
month of June. Climates have advanced. The seasons have advanced. We are
seeing that there is a less amount of rainfall in many parts of India. تو ہم کو چاہئے کہ جتنا
زیادہ ہو سکے green cover دیں، not just in urban areas, rural areas, districts, گاؤں میں، کیونکہ
درختوں کو کاٹنے سے آج کم سے کم پانچ ڈگری تک آپ کا temperature بڑھ رہا ہے، global warming ہو رہی ہے اس
کی وجہ سے there is so much of flooding everywhere تو یہ تمام چیزیں weather related ہیں، and
if you are playing with mother nature, definitely there will be some
consequences. مطلب اس کی تباہی آنا ضروری ہے۔ اگر ہم ان تمام چیزوں کو دیکھیں گے تو میں سمجھتا ہوں کہ آپ نے جو
پروگرام شروع کیا ہے، تلنگانہ کے اندر خاص طور پر جو شہر حیدرآباد ہے، یہاں پر آپ زیادہ سے زیادہ توجہ دیں۔ We have also
participated in this programme, whole heartedly we have supported this
programme. In our constituencies, we have gone to many places, schools,
colleges, wherever such places are there, we are making sure that they
survive. اس کا survival بے حد ضروری ہے۔ آج آپ کروڑوں پودے لگا رہے ہیں، اور ان پودوں کو survive کرنے کے
لئے آپ provisions دیں گے، mechanism، monitoring دیں گے، آپ geo tagging بول رہے ہیں، اگر آپ
اس میں explain کریں گے کہ آپ geo tagging کیسے کر رہے ہیں آپ، کیا mechanism ہے، کس طریقے سے اس کو
monitor کیا جا رہا ہے، whether you are monitoring it through satellite، کتنے علاقوں کو کیا گیا ہے، جو
محنت کر کے آج آپ یہ کام کر رہے ہیں، اس کے results ابھی نہیں ملنے والے ہیں، اس کے نتائج easily it will take five
to ten years، لیکن آپ کی پانچ سے دس سال کی جو محنت ہوگی وہ طے کرے گی کہ آپ کا پروگرام successful ہوا ہے یا
نہیں۔ میں اپنی نیک تمناؤں کے ساتھ حکومت تلنگانہ کو مبارکباد دیتے ہوئے، آپ نے ہریتا ہارم پروگرام پر بات کرنے کا مجھے موقع دیا
میں آپ کا شکریہ ادا کرتا ہوں۔۔ Thank you so much.

శ్రీ యస్. రామచంద్ర రావు : అధ్యక్షా, నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. హరితహారం అనే పథకాన్ని ఎవరూ కూడా విమర్శించే కార్యక్రమం కాదు. మనమందరం ఈరోజు చెట్లను నాటే ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నాం. నా చిన్నప్పుడు ప్రతి సంవత్సరం స్కూల్లో వన మహోత్సవం అనే కార్యక్రమం పేరు మీద చెట్లను నాటే కార్యక్రమం ఉండేది. ఈరోజు పెద్ద ఎత్తున తెలంగాణ ప్రభుత్వం 24 శాతం ఉన్న అడవులను 33 శాతం పెంచే విధంగా హరితహారం అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఒక వ్యక్తి నవ్వుతూ – ఆరోజు బుద్ధుడికి చెట్టు క్రింద జ్ఞానం వచ్చింది. ఈరోజు మనకు చెట్లను పెంచే జ్ఞానం వచ్చిందని అన్నాడు.

12.40 మ. అంటే గతం నుండి చెట్లను నిర్లక్ష్యం చేయడం వలన ఈనాడు ప్రజలకు వస్తున్న అనేక రుగ్మతలకు కారణమని చెప్పవచ్చు. హరితహారంలో ఎన్ని చెట్లను నాటామన్నది ఇక్కడ విషయం కాదు. చెట్లను నాటడం, అది కొంత వరకు పెరిగేవరకు దానిని రక్షించవలసిన అవసం ఉంది. నేను రెండుసార్లు ఇజ్రాయిల్‌కి వెళ్లడం జరిగింది. అక్కడ హరిజీలియా అనే చిన్న టౌన్ ఉంది. అక్కడ నేను వాకింగ్‌కు వెళుతుంటే అక్కడ సంత్రా చెట్లు, కర్జూర చెట్లు రోడ్డుకు ఇరువైపులా ఉన్నాయి. వాటికి నీరు ఎక్కడ నుండి వస్తున్నాయా అని చూస్తే దాని చుట్టూ డ్రిప్స్ ఏర్పాటు చేసి ఉన్నాయి. డ్రిప్ ఇరిగేషన్‌కు ఇజ్రాయిల్ చాలా ప్రసిద్ధి చెందింది. అక్కడ లారీలు వచ్చి చెట్లకు నీళ్లు పోయవలసిన అవసరం లేదు. వారు డ్రిప్, స్ప్రింక్లింగ్ ద్వారా చెట్లను పెంచేవారు. ఆ పద్ధతి ద్వారా చాలా ఖర్చు కూడా మిగులుతుంది. మన దగ్గర కూడా అలాంటి పద్ధతులు తీసుకురావాలని కోరుతున్నాను.

అదే విధంగా చెట్లను పెంచే ప్రాంతాలను కూడా మనం ఎంపిక చేసుకోవాలి. కాలుష్యం గురించి ఆలోచిస్తే, కాలుష్యం తగ్గించే వాటిలో ముఖ్యమైనవి చెట్లు కాబట్టి, మన పారిశ్రామిక ప్రాంతాల దగ్గర కాలుష్యం తగ్గించడానికి తప్పకుండా చెట్లను నాటాలి. ప్యారిస్‌లో కాలుష్య నివారణను ఏవిధంగా అదుపు చేయాలనే విషయంలో సమావేశం జరిగింది. ఎక్కడైతే పరిశ్రమలు పెడతారో అక్కడ చెట్లు నాటవలసిన అవసరం ఉందని తెలిపారు.

హైదరాబాద్ నుండి మా ఊరైనటువంటి నల్లబండ గూడెం ప్రధాన రహదారి ప్రక్కన చెట్లను నాటారు. ఆ విషయం టీవీలో కూడా వచ్చింది. నేను చాలా సంతోషపడ్డాను. రేపటి రోజున ఈ ప్రధాన రహదారులను విస్తరింపజేస్తే నాటిన చెట్ల పరిస్థితి ఏమిటి? కాబట్టి ఈ విషయాల గురించి ఆలోచించాలి. మనం ప్రైవేటు కాంట్రాక్టర్స్‌కు అప్పగించిన నర్సరీల నుండి ఎన్ని చెట్లు బయటికి వచ్చాయి, ఎన్ని చెట్లు చనిపోయాయి, ఎన్ని చెట్లను నాటడం జరిగింది? ఈ కార్యక్రమాన్ని తప్పు పట్టే వారు ఎవరూ లేరు.

అటవీ ప్రాంతాలను మనం పెంచడం జరుగుతుంది. దానిలో భాగంగా ఎవరైతే ఎన్ని చెట్లను కొట్టేస్తే ఆ వ్యక్తి మరలా అన్ని చెట్లను నాటాలనే విధానం అమెరికాలో ఉంది. జంగిల్ బుక్, మోగ్లీ మొదలైన చలన చిత్రాలను తీసి పిల్లలలో కూడా చెట్ల గురించి అవగాహన కల్పిస్తున్నారు.

హైదరాబాద్‌లో జిహెచ్ఎంసి చేసిన బయోడైవర్సిటీ వింగ్ ఆఫ్ జిహెచ్ఎంసి ద్వారా దాదాపు 196 రకాల చెట్లను నాటామని చెప్పారు. చెట్లలో రెండు రకాల చెట్లు ఉంటాయి. మా ఇంట్లో కూడా నేను వేప చెట్టును నాటాను. మా తండ్రిగారు సివిల్ ఇంజనీర్ కాబట్టి దానిని కొట్టించేశారు. ఎందుకంటే దాని యొక్క వేర్లు భూమిలోపలికి వెళ్లి, ప్రహరీ గోడ యొక్క పునాది దెబ్బతింటుందని. కాబట్టి మనం నాటే చెట్లు డీప్ రూట్ చెట్లా, రూట్స్ పెరుగుతున్న చెట్లా అనేది చూసుకోవాలి. అదే విధంగా వర్షాలు వచ్చినప్పుడు, గాలులు వీచినప్పుడు కూడా చెట్లు పడిపోతున్నాయి. చెట్లను ఎంపిక చేసుకొని నాటితే హరితహారం కార్యక్రమం విజయవంతమవుతుంది. లేకపోతే పేరుకు మాత్రమే మిగిలిపోతుందని ప్రభుత్వానికి మీ ద్వారా తెలుపుతున్నాను.

శ్రీ పురాణం సతీష్ కుమార్: (స్థానికసంస్థలు–ఆదిలాబాద్) అధ్యక్ష్యా, ఇది మంచి కార్యక్రమం. అటవీ సంపద పైన యావత్ ప్రపంచంలో కూడా చర్చ జరుగుతుంది. ప్రపంచ జనాభాతో పోలిస్తే సగటు మనిషికి 46 శాతం చెట్లు తక్కువగా ఉన్నాయి. ప్రతి మనిషికి సగటున 442 చెట్లు ఉండాలి. ఒక మనిషికి సగటున రష్యాలో 4,461, కెనడాలో 8,953, బ్రెజిల్‌లో 1,490, చైనాలో 106, అమెరికాలో 716 చెట్లు ఉన్నాయి భారతదేశంలో కేవలం 28 చెట్లు మాత్రమే ఉన్నాయి. ఇది ఎంతో దురదృష్టకరం.

నాడు అశోకుడు చెట్లు నాటాడు, ఈనాడు తెలంగాణలో కేసీఆర్‌గారు అశోకుని స్ఫూర్తితో చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలాగా సాగింది. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దురదృష్టవశాత్తు గత సంవత్సరం వర్షాల కారణంగా 15కోట్ల మొక్కలను మాత్రమే నాటడం జరిగింది. ఈ సంవత్సరం 40 కోట్ల మొక్కలను నాటడం లక్ష్యంగా పెట్టుకుంటే దానిలో దాదాపు 32 కోట్ల మొక్కలను నాటడం జరిగింది. భార్య, భర్తలు మోటారు సైకిల్ మీద వెళుతుంటే భర్త బండి నడుపుతుంటే

భార్య వెనకాల చెట్లను తీసుకొని వెళుతున్న సందర్భాలు మనకు కనపడుతున్నాయి.

హరితహారం కార్యక్రమంలో ఒక అటవీ శాఖనే కాకుండా పంచాయితీ రాజ్, నీటి పారుదల విద్యా, రోడ్లు మరియు భవనాలు, పోలీస్ శాఖలన్నీ కూడా స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. చెట్ల పెంపకం ద్వారా వర్షాలు వచ్చి చెరువులు, కుంటలు, నదులు నిండుతాయి. దానిద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుంది. నిండిన చెరువులు, కుంటల ద్వారా బెస్తవారికి, ముదిరాజులకు చేపలు పట్టే ఉపాధి మార్గం దొరుకుతుంది. చెరువు కట్టల మీద ఈత చెట్లు పెంచడం ద్వారా గౌడ సోదరులకు కూడా ఉపాధి కలుగుతుంది.

వీటి మీద కొన్ని సూచనలు చేయదలుచుకున్నాను. ప్రతి గ్రామానికి 40 వేల మొక్కలు, ప్రతి నియోజక వర్గానికి 40 లక్షల మొక్కలు, రాష్ట్రవ్యాప్తంగా 40 కోట్ల మొక్కలను, మొత్తం 120 కోట్ల మొక్కలను అటవీ ప్రాంతానికివెలుపల, అటవీ ప్రాంతంలోపల 100 మొక్కలు, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ లో కలిపి 10 కోట్ల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.

పంచాయితీ రాజ్ శాఖా మంత్రులు సభలో ఉన్నారు కాబట్టి, వారి దృష్టికి తీసుకొస్తున్నాను. అటవీ శాఖావారు పెంచుతున్నటువంటి నర్సరీలు నాణ్యతతో ఉన్నాయి. అలాగే డిఆర్‌డిఏ ద్వారా పెంచిన నర్సరీలు కొంచెం నాణ్యత లోపించింది. దానిని అటవీ శాఖా వారి సహకారంతో డిఆర్‌డిఏ ద్వారా పెంచుతున్నటువంటి నర్సరీలను కూడా నాణ్యత గల మొక్కలను పెంచే విధంగా చూడాలని కోరుతున్నాను. మరిన్ని చెట్లు నాటక పోయినా, నాటిన కొన్ని చెట్లైనా పెరిగి వృక్షాలుగా మారాలంటే ట్రీ గార్డ్‌లను, నీళ్లను సప్లై మొదలైన వాటి కొరకు నిధులను మంజూరు చేయాలని కోరుతున్నాను.

జోగు రామన్నగారి సహకారంతో మంచిర్యాలలో ఒక వనాన్ని ప్రారంభించారు. దానిలో ఒక స్మృతి వనం, నక్షత్ర వనం, రాశి వనాలున్నాయి. దానిలో మంత్రిగారి తండ్రి పేరు మీద మరియు మా తండ్రి గారి పేరు మీద కూడా మొక్కలు నాటడం జరిగింది.

ఇంతకు ముందు పూల రవీందర్ గారు చెప్పినట్లు... కోతులు అడవుల్లోకి పోతాయి. వర్షాలు వస్తాయి. కోతులు గ్రామాలలోకి ఎందుకు వస్తున్నాయి, అడవులలో వాటికి తిండి లేకుండ చేయడం వలన. ఈ హరిత హారం కార్యక్రమం ద్వారా అడవులను పెంచి సగటు ఒక మనిషికి కావలసిన చెట్లను రష్యాకు దీటుగా పెంచాలని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, హరితహారం మంచి కార్యక్రమం. మేము చెప్పే సూచనలు పాజిటివ్‌గా తీసుకొని, లోపాలు ఎక్కడ జరుగుతున్నాయి, చెట్లను ఏ విధంగా రక్షించుకోవాలి, 24 శాతం నుండి 33శాతానికి ఏ విధంగా చెట్లను పెంచాలి? అనుకున్న లక్ష్యాలు సాధించాలని కోరుకుంటున్నాను.

చిన్నప్పుడు మనం చదువుకున్న అశోకుడు చెట్లు నాటించెను అనేవి ఇప్పటికి అందరికీ గుర్తు. హరిత మిత్ర అవార్డులలో తెలంగాణ హరిత మిత్ర అవార్డులుగా ఉంటే చాలా చక్కటి సందేశం అవుతుంది.

హైదరాబాద్, విజయవాడ నేషనల్ హైవేలో గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలో హెలికాప్టర్‌లో నుంచి పర్యవేక్షించిన మొక్కలు ఇప్పటి వరకు ఎన్ని బ్రతికి ఉన్నాయి? ఎన్నింటికి ట్రీ గార్డ్స్ ఉన్నాయి? ఎవరి అజమాయిషీలో పనులు జరుగుతున్నాయి? అనే విషయాల గురించి అడుగుతున్నాను.

మంత్రిగారు నల్గొండ వెళుతూ, వస్తున్నప్పుడు నాటిన వారంలోనే మొక్కలను మేకలు, గొర్రెలు తింటున్న కార్యక్రమం అక్కడక్కడా జరిగిన సందర్భాలను చూసారు. హైవేల విస్తరణ జరిగితే నాటిన మొక్కల పరిస్థితి ఏమిటి? సంజయ్‌గాంధీ 5 సూత్రాల కార్యక్రమంలో మరియు 20 సూత్రాల ఇందిరా గాంధీ కార్యక్రమంలో మేము చెట్లను నాటడం జరిగింది. కొన్ని జిల్లాలలో పండగ లాగా జరిగిన కార్యక్రమం కొన్ని జిల్లాలలో ఎందుకు జరగడం లేదు? అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్‌ల పనితీరు ఎలా ఉంది? కంచెలు వేసే కార్యక్రమం ఉందా? ఎక్కడెక్కడ కంచెలు వేసారు, దీనికి బడ్జెట్ ఉందా? అని అడుగుతున్నాను.

నేను గతంలో కూడా చెప్పడం జరిగింది. కొన్ని అంశాలను మ్యాన్‌డేటరీ చేయవలసిన అవసరం ఉన్నది. ఒక పరిశ్రమకు అనుమతి ఇచ్చినా, పాఠశాలకు, ఇల్లు కట్టడానికి అనుమతి ఇచ్చినా ఆ అంశాలను మ్యాన్‌డేటరీ చేయాలి. గ్రామ కమిటీలు పూర్తి అయినాయా? లేదా? ఈ హరిత రక్షణ కమిటీలు ఎన్ని గ్రామాలలో ఉన్నాయి, ఎన్ని గ్రామాలలో చెట్లను నాటే కార్యక్రమం పూర్తి చేసారు, ఎన్ని గ్రామాలలో పూర్తి కాలేదు. అదే విధంగా కలెక్టర్ల దగ్గర ఉన్న రిపోర్ట్స్ ఏమిటి? వాటిని వివరించగలరని కోరుతున్నాను.

హైదరాబాద్, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ పరిధిలో గ్రీన్ ఫ్రైడే అనే కార్యక్రమం ఇప్పుడు జరుగుతుందో లేదో తెలియదు. ఆ రకంగా జిల్లాలలో వారానికి ఒక రోజును గ్రీన్ డే గా ప్రకటిస్తే ప్రజలలో ఒక అవగాహన ఏర్పడుతుంది. అదే విధంగా బయో డైవర్సిటీ అధికారులు కేవలం హెచ్ఎండిఏ, హైదరాబాదులోనే కాకుండా, జిల్లాలలో బయో డైవర్సిటీకి సంబంధించిన అనుభవం గల అధికారుల సలహాలను తీసుకొని చెట్ల సంరక్షణ ఏవిధంగా చేయాలో చూడాలి.

రజ్వీగారు చెప్పినట్లు ఢిల్లీలో పాఠశాలలకు కాలుష్యం కారణంగా సెలవుదినాలు ప్రకటించడం జరిగింది. మనిషికి ఎల్లప్పుడూ గాలి, నీరు, కూడు, గుడ్డ కావాలి. గాలి కాలుష్యం వలన శ్వాస సంబంధిత వ్యాధులు వస్తున్నాయి. హైదరాబాదు నగరాన్ని కాలుష్యం లేకుండా చేయవలసిన అవసరం ఉంది.

**1.00 మ.** కాలుష్యాన్ని నివారించడానికి అన్ని ప్రాంతాలలో కూడా ఈ హరిత హార కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించ వలసిన అవసరం ఉంది. సింగరేణి సంస్థ మంచి లాభాలను గడిస్తున్నదని చెబుతున్నారు. వారి సహకారం తీసుకున్న మరిన్ని ఎక్కువ మొక్కలు నాటవలసిన అవసరం ఉంది. ఎనర్జీ మినిస్టర్‌గారు కూడా ఇక్కడే ఉన్నారు. He has to use his good offices. ఇందులో కొన్ని లూప్‌హోల్స్ ఉన్నమాట వాస్తవం. ప్రతి ఒక్క రూపాయి ప్రజాధనం. నేను చెప్పే విషయాలను మీరు క్రిటిసిజం క్రింద తీసుకోకుండా, జరిగిన అవకతవకలను ఏ విధంగా సరిచేయాలి అనే దిశగా మీరు ఆలోచించాలి. ఈ కార్యక్రమానికి చేసిన ఖర్చు గురించి ఆడిటింగ్ అనేది ఉన్నదా, లేదా? ఇది పెద్ద ఎత్తున చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం. ఫ్రీక్వెంట్‌గా ఆడిట్ రిపోర్టులను సమర్పించవలసిన అవసరం ఉంది. ఉపాధి హామీ కార్యక్రమాన్ని కూడా దీనితో లింకప్ చేసి, కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తున్నారు. కాబట్టి దీనికి సోషల్ ఆడిట్‌ను ఇంట్రడ్యూస్ చేయవలసిన అవసరం ఉంది.

ఇకపోతే "అర్బన్ ఫారెస్ట్రీ విభాగంలో అధికారుల చేతివాటం" అనే శీర్షికతో ABN ఆంధ్రజ్యోతిలో ఒక ఆర్టికల్ వచ్చింది. వారు స్టింగ్ ఆపరేషన్ జరిపి, ఆ విషయాన్ని వెలికితీసారు. ఈ విషయం మన గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా వచ్చింది. వారు స్పందించి, ఒక రిపోర్టును కాల్‌ఫర్ చేయడం కూడా జరిగింది. నేను ఈ సందర్భంగా మీ ద్వారా అడిగేది మొత్తం మీద ఈ హెచ్ఎండిఎ గోల్‌మాల్‌పైన ఒక విజిలెన్స్ ఎంక్వైరీ వేస్తున్నట్లు మంత్రిగారి సమాధానంలో అనౌన్స్ చేస్తే ప్రజలకు ఒకమంచి మెస్సేజ్ వెళుతుంది. కొంతమంది అధికారులు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌నుండి హెచ్ఎండిఏకు డెప్యుటేషన్ మీద వెళ్లి, పనిచేస్తున్నారు. ఒక 4X7 సైజు మొక్కను పెంచాలంటే దాదాపు రూ.15 ఖర్చు పెడుతున్నారు. అది ఒక ఏడాది లోపు పెరగాలి. దీనికి ముడిపదార్థం కొనాలంటే టెండర్లను పిలవాలి. కోట్లాది మొక్కలకి ఒకేసారి టెండర్లను పిలవాల్సి ఉంటుంది.

కాని వారి అనుకూలం కొరకు లక్ష రూపాయల వరకు వారికి నిబంధనలు వర్తించవు. అర్బన్ ఫారెస్ట్రీ మేనేజర్లకు లక్షరూపాయలు ఖర్చుపెట్టడానికి అధికారం కల్పించారు. సాధారణంగా ఎక్కడైనా చెల్లింపులు చెక్కులద్వారా జరుగుతాయి. కాని ఇక్కడ కాంట్రాక్టర్లకు డైరెక్టుగా నగదు ద్వారా డబ్బు చెల్లించారు. ఇందులో అనేక రకాల అవకతవకలు జరిగాయి. అటవీ శాఖ నుంచి హెచ్ఎండిఏకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఒక ఆఫీసర్ పనిచేస్తున్నాడు. పేరు చెబితే బాగుండదు. కాబట్టి హెచ్ఎండిఎ మరియు జిహెచ్ఎంసి పరిధిలో జరిగిన ఇలాంటి పర్యవేక్షణా లోపాల గురించి సమగ్ర దర్యాప్తు జరిపి, వచ్చే సెషన్‌లో Action Taken Report ఇవ్వవలసిన అవసరం ఉంది. అప్పుడే మిగిలిన డిపార్టుమెంట్లకు కూడా ఒకమంచి మెస్సేజ్ వెళుతుంది. నేను ఇది బ్లేమింగ్ కొరకు చెప్పడం లేదు. అవకతవకలు జరిగిన మాట వాస్తవం. పేపర్లు స్టింగ్ ఆపరేషన్ ద్వారా బయటపెట్టిన మాట వాస్తవం. ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టిలో ఉన్న మాట కూడా వాస్తవం. సోషల్ ఫారెస్ట్రీ వారు ఇప్పటిదాకా ఎంత డబ్బు ఖర్చుపెట్టారు, ఏఏ అవసరాల కొరకు ఖర్చుపెట్టారు, టెండర్లు పిలిచారా, లేదా, క్యాష్ పేమెంటు ఎంత చేశారు, మొక్కలు పెంచిన విధానం ఏమిటి, ఇలా ఈ అంశాలన్నిటి గురించి సమగ్ర విచారణ జరిపించండి. ఈ అర్బన్ ఫారెస్ట్ మేనేజర్లు సంవత్సరాల తరబడి అక్కడే ఎందుకు ఉంటున్నారు, ప్రమోషన్లు వచ్చినా ఎందుకు పోవడం లేదు, ఈ విషయాల గురించి కూడా మీరు దృష్టి పెట్టండి. హరిత హారం అనేది చాలా బ్రహ్మాండమైనటువంటి ప్రోగ్రాం. మంచి చెయ్యండి. మేమందరం సహకరిస్తాం. నెలకొకసారి స్వచ్ఛంద సంస్థలను పిలిచి, సమావేశాలు పెట్టండి. రాష్ట్రస్థాయి సలహా కమిటీ వెయ్యమని చెప్పాను. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్‌పిటిసిలు, ప్రజాప్రతినిధులు ఏ లెవెల్‌కి ఆ లెవెల్‌లో మూడు,నాలుగు కమిటీలు వేయండి. అలా చేసినప్పుడే మీకు ఇన్‌పుట్స్ వస్తుంటాయి. ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నప్పుడు మొక్కల సంరక్షణ ఎలా, వాటికి నీళ్లు ఎక్కడనుంచి తేవాలి, అనే విషయాలను ఆలోచించాలి. పరిశ్రమలను ఇన్‌వాల్వ్ చేస్తామన్నారు. Corporate Social Responsibility (CSR) క్రింద చాలా కంపెనీలు ముందుకు వస్తాయి.

కాబట్టి అధ్యక్షా, ఇంత మంచి కార్యక్రమం జరుగుతున్నప్పుడు లోపాలను కూడా సరిచేసుకుంటూ, సంరక్షణను చూసుకుంటూ ముందుకు పోతేనే మనకు లాజికల్ కంక్లూజన్ వస్తుందని చెబుతూ, ఈ సందర్భంగా మా పార్టీ తరఫున, నా తరఫున సూచిస్తూ, మా వంతు సహకారం తప్పనిసరిగా ఉంటుందని, మేము ఏం చేయగలమో చెబితే అందరం కూడా కలిసి వస్తాము. ఇది నిజంగా చాలా మంచి ప్రోగ్రాము, మన రాష్ట్ర విస్తృతాభివృద్ధికి పనికివచ్చే ప్రోగ్రాం కాబట్టి, భేషజాలకు పోకుండా అందరం సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతూ, అందుకు అవసరమైన మానిటరింగ్ మెకానిజం, ఆడిటింగ్

మెకానిజం ఏర్పాటు చేస్తూ, కరప్ట్ ప్రాక్టీసెస్ ఉన్నచోట్ల చర్యలు తీసుకుంటూ ముందుకు పోవాలని విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. యాదవ రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు హరిత హార కార్యక్రమం చాలా ప్రాధాన్యతను సంతరించుకున్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఈ పథకానికి రూపకల్పన చేసి, దీనిని యుద్ధ ప్రాతిపదికన ముందుకు తీసుకువెళుతున్న మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారిని, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎం.పిలు, సర్పంచ్‌ల వరకు కూడా ఇందులో భాగస్వాములవుతూ, ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేస్తున్న విషయం మనందరికీ తెలుసు. ఈ కార్యక్రమం కొరకు ఇప్పటివరకు దాదాపు వెయ్యి కోట్ల రూపాయల వరకు వెచ్చించి, ఈ పథకాన్ని దిగ్విజయంగా మన ప్రభుత్వం కొనసాగించడం చాలా సంతోషకరం.

ఈ సంవత్సరం మంచి వర్షాల వల్ల ఈ పథకానికి కొత్త ఊపు, ఉత్సాహం వచ్చాయి. గత సంవత్సరం వర్షాభావం వలన మనకు కొంత నిరుత్సాహం ఎదురైందని చెప్పకతప్పదు. ఇక మీదట మంచి వర్షాలు కురుస్తాయనే ఆశాభావంతో ఈ పథకాన్ని వేగంగా, తారాస్థాయికి తీసుకువెళ్లే ప్రయత్నంలో ఈ ప్రభుత్వం ఉంది. చెట్లయొక్క ప్రాధాన్యత గురించి ఈ రోజు కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. సామాన్యులకు కూడా చెట్ల అవసరం, వాటి ఉపయోగాల గురించి బాగా తెలుసు. ఎందుకంటే ఇప్పుడు కాదు, రాజుల కాలం నుంచి ఇప్పటివరకు ఎన్నో సందర్భాలలో ఈ చెట్లు పెంచి, మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతూ వచ్చారు. చెట్టులో ప్రతి భాగమూ మనిషికి ఉపయోగకరమే. ఆకులు, కాయలు, పండ్లు, రకరకాలుగా మానవాళికి సేవ చేస్తున్నాయి. ఔషధమొక్కలు మనిషి ఆరోగ్యానికి మేలు చేస్తున్నాయి. చెట్ల ప్రాధాన్యత అంత, ఇంత అని చెప్పలేము. వృక్షాలనేవి మనకు అమూల్య సంపద లాంటివి. పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడుతుంటాయి. ఒక నివేదిక ప్రకారం మన దేశంలో 1867లో అడవుల విస్తీర్ణం మన దేశంలో 67 శాతం ఉండేదని నివేదికలు చెబుతున్నాయి. మన తెలంగాణలో ఈ శాతం మరీ తక్కువగా ఉంది కాబట్టి ప్రస్తుతం ఉన్న 24 శాతం నుండి 33 శాతానికి పెంచడాన్ని హరిత హార లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. అయితే ఈ కార్యక్రమానికి మనం చైనా దేశాన్ని ఆదర్శంగా తీసుకోవలసి ఉంది. అక్కడ Green Army అనే ఒక సంస్థ మొదలుపెట్టిన తరువాత, దాన్ని మొత్తం చైనా దేశం అంతటా అనుసరించడం జరిగింది. మనం దానిని స్ఫూర్తిగా తీసుకుంటే ఎంతైనా సాధించొచ్చు. ఆ Green Army పథకంలో హెలీకాప్టర్‌లు, విత్తనాలు సమకూర్చి, అవసరమైన ఇతర సామాగ్రిని కూడా సమకూర్చారు. అవసరమైన చోట్ల నీళ్లు కూడా పై నుంచి చల్లించే కార్యక్రమం చేశారు. అడవులను, చెట్లను పెంచడంతో పాటు, చెట్లను నరకడాన్ని అరికట్టవలసి ఉంది. ఒక చెట్టును నరకడాన్ని ఆపితే, రెండు చెట్లను పెంచడంతో సమానం అంటూ ఒక సర్వే వెల్లడించింది. ఇంత పెద్ద ఎత్తున హరిత హార కార్యక్రమం దేశంలో ఎక్కడా జరిగిన దాఖలాలు లేవు. గతంలో వన మహోత్సవాలు జరిగాయి. కాని ఇంత పెద్ద ఎత్తున, యుద్ధ ప్రతిపాదికన చేపట్టడం జరగలేదు. మన గౌరవ సభ్యులు శ్రీ రామచంద్రరావు గారు చాలా మంచి సూచనలు చేశారు. ముఖ్యంగా నగరాల్లో ఎటువంటి చెట్లను నాటాలో సూచించారు. మన అటవీ శాఖ మంత్రిగారికి ఈ అంశంపై చాలా మంచి అవగాహన ఉంది. ఎందుకంటే వారి ఆదిలాబాద్ ప్రాంతంలో అడవులు చాలా ఎక్కువ. కాకపోతే అన్యథా భావించకపోతే నాదొక్క చిన్న సూచన. మనం ముప్పై ఒక్క కోట్ల మొక్కలు నాటడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాము. అందుకు 279 కోట్ల చదరపు అడుగుల నేల కావలసి ఉంటుంది. అంటే 6,79, 500 ఎకరాలు కావాలి. మరి ఫారెస్ట్ అధికారులు దానిని ఏ రకంగా సమకూర్చుతారనేది మంత్రిగారు ఆలోచించాలి. ఎందుకంటే ఇంతగొప్ప కార్యక్రమాన్ని అపహాస్యం పాలు చెయ్యకుండా, సరైన చర్యలు తీసుకుని ముందుకు పోతారని ఆశిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డా.ఆర్. భూపతి రెడ్డి: (స్థానికసంస్థలు – నిజామాబాద్) అధ్యక్షా, హరిత హారం అనే అంశం పై జరుగుతున్న లఘు చర్చలో మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అరవై సంవత్సరాల కల మన తెలంగాణ రాష్ట్రం. ఒకప్పుడు మన అటవీ విస్తీర్ణం యాభై శాతం ఉండేది. గత పాలకుల పుణ్యమాని అది ఇరవై నాలుగు శాతానికి పడిపోయింది. ఉద్యమ నాయకుడు శ్రీ కెసిఆర్‌గారు తెలంగాణ ఉద్యమాన్ని ఏ విధంగానైతే గ్రామగ్రామానికి తీసుకువెళ్లారో, అదే విధంగా ఈ హరిత హార కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకుపోయారు. నిజంగా every section of the community, right from the students every department of the Government, ప్రతి ఒక్కరూ ఈ హరిత హార కార్యక్రమంలో పాల్గొన్నారు. అటవీ శాతం 24 శాతం నుండి 33 శాతానికి పెంచడాన్ని లక్ష్యంగా పెట్టుకుని, అంతకంటే ఎక్కువ సాధించడానికి ప్రణాళికలను రూపొందించడం జరిగింది. రాబోయే మూడు,నాలుగు సంవత్సరాలలో కనీసం 33 శాతం గ్రీనరీని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది.

ఒకటి నోటిఫైడ్ ఫారెస్ట్ ఏరియాలో మరియు నాన్‌నోటిఫైడ్ ఫారెస్ట్ ఏరియాలలో మొక్కలు పెంచడం అనే కార్యక్రమం రూపొందించడం జరిగింది. అయితే ప్రతి గ్రామంలోనూ కోతుల బెడద వలన ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం దెబ్బతినే అవకాశం ఉంది. మా దగ్గర కొన్ని గ్రామాలలో కోతులను పారద్రోలడానికి కొండెంగలను తీసుకువస్తున్నారు. వాటిని చూస్తే కోతులు పారిపోతాయి. కాబట్టి డబ్బులిచ్చి కొండెంగలను పట్టుకువస్తున్నారు. ఇంతకుముందు మాట్లాడిన గౌరవ సభ్యులు ఆనాడు మేము వనమహోత్సవాలు చేసాము, 20 సూత్రాల పథకంలో చెట్లు పెంచే కార్యక్రమాలు చేశామని చెప్పారు. అయితే ఇంత పెద్ద కార్యక్రమం, అన్ని వర్గాల ప్రజలను కూడగట్టి చేసిన కార్యక్రమం కోట్లలో మొక్కలు నాటిన సందర్భాలు లేవని వారికి తెలియజేస్తున్నాను. భారతదేశంలోనే ఇంత పెద్ద కార్యక్రమం ఎప్పుడూ జరగలేదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా) అధ్యక్షా, అప్పుడు మాకు ఇంత పబ్లిసిటీ అవకాశం లేదు.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు ప్రతి అంశం పైన కొంచెం ఊహ చేసి మాట్లాడుతుంటారు. వారు మాట్లాడేసమయంలో ఏమేమి పాయింట్లు మాట్లాడుతారా అని నేను ఆసక్తిగా వింటుంటాను. మన ఎల్‌ఓపిగారు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించడం జరిగింది. దాదాపుగా మాట్లాడిన వక్తలందరూ కూడా ఇది మంచి కార్యక్రమం అని మెచ్చుకున్నారు. ఎవరి ఏలుబడిలో అడవులు నాశనమయినాయో, నరకబడినాయో తెలిసి కూడా మాట్లాడితే బాగుండదు. మనం ఒకమంచి కార్యక్రమాన్ని అప్రీషియేట్ చేస్తున్నప్పుడు, వినే ఓపికకూడా ఉండాలి. రాజకీయాలకు అతీతంగా అందరమూ దీనిలో భాగస్వాములమైనప్పుడే మనం కలలు కంటున్న హరిత తెలంగాణ సాధ్యమవుతుందని చెప్పి, తమ ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, డిప్యూటి సి.ఎం. గారు చెప్పినది కరెక్టే. మేము ఏమి చెబుతున్నామంటే అప్పట్లో సంజయ్‌గాంధీగారి నాయకత్వంలో Five Point Programme చాలా విజయవంతమైంది. ఇప్పుడు ఢిల్లీలో పెద్దపెద్ద చెట్లు ఎక్కడ కనిపించినా వారు సంజయ్‌గాంధీగారివని చెబుతుంటారు. ఆ నాడు యూత్ కాంగ్రెస్ చెట్లు నాటడం అనేది ముఖ్య కార్యక్రమంగా తీసుకుని, చేపట్టింది. మీరు చేసింది మేము కాదనడం లేదు. మేము మీకు సపోర్ట్ చేస్తున్నాము. చెట్లను బ్రతికించడానికి స్వచ్ఛంద సంస్థలను, ప్రజలను భాగస్వాములను చెయ్యమంటున్నాము. మేము ఈ కార్యక్రమాన్ని ఎప్పుడూ వ్యతిరేకించలేదు.

1.20 మ.

డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి: అధ్యక్షా, గత రెండు సంవత్సరాల నుంచీ అంత పెద్ద ఎత్తున ప్రతి సెక్షన్ కూడా హరితహారం కార్యక్రమంలో ఇన్వాల్వ్ అయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు గానీ, ఎమ్మెల్యే స్థాయిలో గానీ ఒక్క మొక్కయినా నాటారా చెప్పండి. పేపర్లలో చూడడం జరిగింది, పూర్తిగా ఈ కార్యక్రమం మాది కాదని ప్రక్కన ఉన్నారు. నాటిన ప్రతి మొక్క వృక్షం అయినప్పుడే మన లక్ష్యం సిద్ధిస్తుంది, 33శాతం గ్రీనరీ పెరగడానికి అవకాశం ఉంది. స్కూల్స్, కమ్యూనిటీ ప్లాంటేషన్, ప్రొటెక్షన్ ఉన్న చోట మొక్కలు పెరిగాయి. ప్రొటెక్షన్ లేని చోట పశువులు తినడం, వాటర్ లేని చోట ఎండిపోవడం జరిగింది. మొక్కలు నాటే కార్యక్రమాన్ని చాలా గ్రాండ్‌గా ముందుకు తీసుకుపోతున్నాం. కానీ వాటిని కాపాడడంలో కొంత వరకు వెనకబడి ఉన్నామన్నది నా అభిప్రాయం. బెంగుళూరులో గ్రీనరీ ఎలా పెంచారంటే – నర్సరీలలోనే మొక్కలను నాలుగేళ్లు పెంచారు, పది ఫీట్ల ఎత్తు వరకు పెరిగిన తర్వాత వాటిని తీసుకెళ్లి నాటడం జరిగింది. వర్షాకాలంలో వాటిని నాటితే అవి ఎండిపోవు, ట్రీ గార్డులు కూడా అవసరం లేదు. మన దగ్గర కూడా మూడేళ్ల పాటు మొక్కలను నర్సరీలలో పెంచి ఆతర్వాత తీసుకెళ్లి నాటితే బాగుంటుందని కోరుతున్నాను. ఇది ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమం. మామూలు మొక్కలే గాకుండా పండ్ల మొక్కలు, ఔషధ మొక్కలను కూడా నాటడం జరిగింది. హరితహారం కార్యక్రమంలో మేము పాల్గొన్నపుడు ప్రజలకు చెప్పాం, మీరు ఇంట్లో ఒక ఆవును ఎలా పెంచుకుంటారో, ఒక పెంపుడు జంతువును ఎలా పోషిస్తారో అదే విధంగా మొక్కలను కూడా పెంచుకొని సంరక్షించాలని వాళ్లను ప్రోత్సహించడం జరిగింది. ఒకమొక్క పెట్టి దానికి రోజూ నీళ్లు పోస్తే ఎటాచ్‌మెంటు ఏర్పడుతుందని పబ్లిక్‌లో అవేర్‌నెస్ క్రియేట్ చేశాం. మా జిల్లా మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డిగారు ఏకంగా ఒక వ్యాను పెట్టుకొని, మమ్మలందరినీ వెంట పెట్టుకొని ఆ మొక్కలను నాటే కార్యక్రమంలో విపరీతంగా కష్టపడ్డారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయడం వల్ల ఈ కార్యక్రమం విజయవంతం అయింది. అయితే మొక్కలను కాపాడడంలో కొంత వరకు విఫలం అయినట్లు కనబడుతోంది. నాటిన తర్వాత వాటికి తప్పకుండా ట్రీ గార్డులను ఏర్పాటు చేయడం, లేకపోతే మొక్కలు నర్సరీలో పెద్దగా పెరిగిన తర్వాత నాటడమో చేస్తే బాగుంటుందని సూచిస్తూ, సమయం తక్కువగా ఉంది కాబట్టి ఎక్కువసేపు మాట్లాడకుండా, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఆకుల లలిత: (శాసనసభ నియోజక వర్గం)అధ్యక్షా, హరితహారం గురించి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందులకు

ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది మంచి సంకల్పమే. మన తొలి ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఈ హరితహారం .. బంగారు తెలంగాణాలో పచ్చల హారం అయినట్లుగా ఉంది. వృక్షో రక్షితి రక్షితః .. అంటే మనం చెట్లను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయని పెద్దలు అన్నారు. చెట్లను పెంచి పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చు. మొక్కలు నాటితే పంటలు కూడా సమృద్ధిగా పండుతాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇది చక్కటి కార్యక్రమమే గానీ 26.45కోట్ల మొక్కలను ఎన్ని జిల్లాలలో ఎన్నెన్ని పెట్టారో చెప్పాలని కోరుతున్నాను. నిజాంసాగర్ ప్రధాన కాలువ మీద దగ్గర దగ్గర మూడు, నాలుగు వరుసలు మొక్కలు నాటడం జరిగింది. అందులో ఎన్ని బతికాయి, ఎన్ని బతకలేదో చెప్పాలని కోరుతున్నాను. ఉపాధి హామీ కూలీలతో త్రవ్వించిన గుంతలకు ఇప్పటి వరకు ఎంత చెల్లించారు? ఏమీ చెల్లించలేదని తెలియజేస్తున్నాను. ప్రతి గ్రామ పంచాయతీలో 40వేల మొక్కలు నాటించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మొత్తం ఎన్ని గ్రామ పంచాయతీలలో ఎన్ని మొక్కలు పెట్టారు, టార్గెట్ పూర్తయిందా లేదా చెప్పాలని కోరుతున్నాను. రాష్ట్రంలో మొత్తం ఎన్ని నర్సరీలు ఏర్పాటు చేశారు, ఇప్పటికి ఎన్ని నర్సరీలున్నాయి? ఒక్కొక్క మొక్కకి ఎంత ఖర్చు పెట్టారో చెప్పాలని కోరుతున్నాను.

నిజామాబాదు జిల్లాలో మొత్తం 3.61కోట్ల మొక్కలను నాటారు. ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు బతికాయి, ఎన్ని మొక్కలు బతకలేదో చెప్పాలని కోరుతున్నాను. రైతులకు మొక్కలతోబాటు పెట్టుబడులు కూడా ఇస్తే ఇంకా మంచిగా వాటిని సంరక్షిస్తారు. రాజుల డబ్బు రాళ్ల పాలన్నట్లుగా అవుతోంది. ముఖ్యమంత్రిగారు మంచి ఆలోచనతో చేస్తున్నారు కానీ అది సరిగా అమలు కావడం లేదని తెలియజేస్తున్నాను. హరితహారం నిధులకు సంబంధించి హెచ్‌యండిఏ అధికారులు లక్షల్లో గోల్‌మాల్ చేశారని ఎబియన్ ఆంధ్రజ్యోతి నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో వెల్లడైంది. అది పేపర్లలో కూడా వచ్చింది. దాని మీద ముఖ్యమంత్రి గారు కూడా ఆరా తీశారు. దాని గురించి ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కోరుతున్నాను. చెట్లు పెట్టడం కాదు, మన పిల్లలను ఎలా సంరక్షిస్తామో అలా వాటిని సంరక్షించాలి. ఎలా చెట్లను సంరక్షిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, ఈరోజు కిసాన్ డే. ఉదయం మన వ్యవసాయ శాఖామంత్రి పోచారం శ్రీనివాసరెడ్డిగారు తలపాగా కట్టుకొని హౌసుకి వచ్చారు. కిసాన్ డే గురించి ఒక నిముషం చెప్పి ఈ హరితహారం మీద సంబంధిత మంత్రిగారు ప్రారంభిస్తే బాగుంటుంది.

శ్రీ జోగు రామన్న: అధ్యక్షా, గౌరవ సభ్యులు షబ్బీర్ అలీ, రజ్వీ, రామచంద్రరావు, పూల రవీందర్, పురాణం సతీష్‌కుమార్, సుధాకర్ రెడ్డి, యాదవరెడ్డి, భూపతిరెడ్డి, ఆకుల లలిత గార్లు మాట్లాడుతూ – కార్యక్రమం బాగుంది, ముఖ్యమంత్రిగారు తీసుకున్న హరితహారం కార్యక్రమాన్ని ఇంకా ముందుకు తీసుకుపోవడానికి మా అందరి సహాయ సహకారాలుంటాయని చెప్పారు. వాళ్లందరికీ ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇంత పెద్ద కార్యక్రమంలో కొన్ని లోటుపాట్లుంటాయి, సరిజేసుకోవాలని కొన్ని సూచనలు చేయడం జరిగింది. అయితే2016-17లో ఆ పొరపాట్లను సరిదిద్దుకొని ప్రభుత్వం ముందుకు పోవడం జరిగింది. 230కోట్ల మొక్కలను నాటే లక్ష్యాన్ని ప్రభుత్వం రూపొందించింది. ప్రతి గ్రామ పంచాయతీకి 40వేల మొక్కలను నాటే టార్గెట్ ఇచ్చాం. పెద్దలు ఇచ్చిన సూచనలు, సలహాలు తీసుకొని రాబోయే రోజుల్లో ముందుకు పోతాం. 2016, జూలైలో హైదరాబాదు–విజయవాడ నేషనల్ హైవే పొడవునా మొక్కలు నాటే కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రారంభించారు. ఆ మొక్కలలో ఎన్ని బతికాయని పెద్దలు సుధాకర్ రెడ్డిగారు అడిగారు. అక్కడ 90శాతం మొక్కలు బతికాయనే విషయాన్ని వారి దృష్టికి తీసుకొస్తున్నాను. అన్ని మొక్కలకు ప్లాస్టిక్ ట్రీ గార్డులను ఏర్పాటు చేయడం జరిగింది. వాటిని సంరక్షించే విషయంలో యన్ఆర్‌జియస్ ప్రోగ్రాము ద్వారా ప్రతి నాలుగు కిలోమీటర్లకు ఒక వాచర్‌ను పెట్టాం, జాబ్‌కార్డులున్న వారిలో ఒక కుటుంబానికి నెలకు రూ.4వేలు ఇస్తూ వాటిని సంరక్షించే విషయంలో ప్రభుత్వం ముందుకు పోతోంది.

ఇళ్లకి, ఇండస్ట్రీస్‌కి, ఇనిస్టిట్యూషన్‌కి పర్మిషన్స్ ఇచ్చేటపుడే మొక్కల పెంపకానికి సంబంధించి టార్గెట్ పెట్టాలని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. అది తప్పకుండా పాటించడం జరుగుతుంది. అన్ని ఇనిస్టిట్యూషన్స్‌లో మొక్కలు పెంచాలి, వాల్టా చట్టాన్ని అమలు చేయాలి. ఇండస్ట్రీస్ గానీ, ఇనిస్టిట్యూషన్స్‌కు సంబంధించి గతంలో మీటింగు పెట్టి చెప్పడం జరిగింది. గ్రీన్ డే పాటించాలని చెప్పాం. చాలా మంచి కార్యక్రమం, తప్పకుండా స్వాగతిస్తున్నామన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ మైనింగ్ ఏరియాలో ఎక్కువ మొక్కలు పెట్టాలని చెప్పారు. ఇంతకు ముందు కూడా ఆ కార్యక్రమం కొనసాగుతోంది. ఇంకా దాన్ని ముందుకు తీసుకెళ్లడానికి చర్యలు తీసుకుంటాం.

గౌరవ సభ్యులు ఆడిట్ గురించి అడిగారు. ఆల్‌రెడీ యన్ఆర్‌జియస్ క్రింద సోషల్ ఆడిట్ ఉంది. దాన్ని తప్పకుండా కొనసాగిస్తాం. హెచ్‌యండిఏ, జిహెచ్‌యంసి ఏరియాలో అర్బన్

ఫారెస్ట్రీకి సంబంధించిన టెండర్లలో లోపాలు జరిగాయని చెప్పారు. అటువంటిది ఏదైనా స్పెసిఫిక్‌గా ఉంటే మాదృష్టికి తీసుకరండి, తప్పకుండా పరిశీలించి చర్యలు తీసుకుంటాం. యన్‌జీఓలను ఈ కార్యక్రమంలో ఇన్వాల్వ్ చేస్తున్నాం. ఇంకా పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నాం. ఫండ్స్ విషయంలో సియస్ఆర్ క్రింద పరిశ్రమలకు టార్గెట్ పెట్టడం జరిగింది. చైనాలో గ్రీన్ ఆర్మీ ఏర్పాటు విషయం చెప్పారు, మొక్కలను సంరక్షించే విషయంలో మీ సూచనలను తప్పకుండా స్వాగతిస్తాం.

గౌరవ సభ్యులు భూపతిరెడ్డిగారు కోతుల సమస్య చెప్పారు, అది రాష్ట్రమంతా ఉందని అందరికీ తెలుసు. కోతులు అడవుల నుంచి బయటకి వస్తున్నాయి. రాములు నాయక్ గారు విప్పచెట్లు, పండ్ల చెట్ల గురించి చెప్పారు. కోతులు అడవుల్లో తినే ఆహారాన్ని మనమే మన చేతులతో సర్వనాశనం చేశాం, దాంతో అవి గ్రామాల మీద పడుతున్నాయి. మనం చర్యలు తీసుకున్నా పూర్తిగా నివారణ జరగకపోవచ్చు. అడవులకు గత పూర్వవైభవం తీసుకొస్తే తప్ప కోతుల నివారణ సాధ్యమయ్యే పరిస్థితి లేదని తెలియజేస్తున్నాను.

బయో డైవర్సిటీ గురించి సుధాకర్ రెడ్డిగారు ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రంలో 1500 గ్రామాలలో బయో డైవర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేశాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బయో డైవర్సిటీ కమిటీలు సక్రమంగా పని చేస్తున్నాయని అభినందిస్తూ ఇటీవల మెక్సికోలో జరిగిన సదస్సులో మన ప్రభుత్వానికి అవార్డు ప్రకటిస్తే మేము స్వీకరించడం జరిగింది. సభ్యులు రామచంద్రరావుగారు ప్రస్తావించిన విషయం గతంలో కూడా మాదృష్టికి వచ్చింది. ఆర్ అండ్ బి మరియు పంచాయితీరాజ్ రోడ్లను వెడల్పు చేసిన తర్వాతే అక్కడ ప్లాంటేషన్ టేకప్ చేయమని చెప్పాం. ఇప్పటికే పంచాయితీరోడ్లకు సంబంధించి 8వేల కిలోమీటర్ల ప్లాంటేషన్ అవెన్యూ టేకప్ చేశాం . అలాగే ఆర్ అండ్ బి రోడ్లకి సంబంధించి 2772కిలోమీటర్ల ప్లాంటేషన్ అవెన్యూ తీసుకున్నాం. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ రోడ్ల విస్తరణ/వెడల్పు కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతోంది. మొదట్లోనే అధికారులకు ప్రత్యేకంగా చెప్పాం, రోడ్ల వెడల్పు కార్యక్రమం ఉంటే అది పూర్తయిన తర్వాతే అక్కడ ప్లాంటేషన్ టేకప్ చేయాలని అధికారులకు ప్రత్యేకంగా చెప్పాం. ఫారెస్టు శాఖలో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. షబ్బీర్ అలీ గారు అన్నట్లు, ప్రజలకు ఇష్టం లేని చెట్లు కాకుండా, రాష్ట్రం మొత్తం మీద 134332 మంది రైతు సోదరులకు 3.47లక్షల టేకు మొక్కలను ఇచ్చాం, వాళ్లు అడిగిన మొక్కలనే ఇస్తున్నాం. నర్సరీలలో వంద రకాల మొక్కలను పెంచుతున్నాం. గ్రామ పంచాయతీ హరిత రక్షణ కమిటీలు సర్పంచుల అధ్యక్షతన ఉన్నాయి. గ్రామ సభ ఏర్పాటు చేసినప్పుడు ప్రజల నుంచి ఏమొక్కలకైతే డిమాండ్ వస్తుందో వాటినే ఇస్తున్నాం, ఏ మొక్కలు ఆ ప్రాంతంలో బాగా వస్తాయో టెస్టు చేసిన తర్వాతే మొక్కలు ఇస్తున్నాం, ఆ విషయంలో అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నాం.

గౌరవ సభ్యురాలు ఆకుల లలిత గారు నిజామాబాదు జిల్లా గురించి అడిగారు. ఒక్క నిజామాబాదు జిల్లానే కాదు. అన్ని జిల్లాలలో మొక్కల survival rate బాగానే ఉంది. నిజామాబాదు జిల్లాలో 87% survival rate ఉంది. వాటి సంరక్షణ కోసం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకున్నాం. ఒక్కొక్క మొక్కకి రూ.36లతో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతోబాటు నాలుగు కిలోమీటర్లకు ఒక వాచర్‌ని పెడుతున్నాం. మీరంతా ఈరోజు విలువైన సలహాలు, సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో, ప్రజలు, యన్‌జిఓలు, అధికారుల సహకారంతో ఇంకా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతాం. ముఖ్యమంత్రిగారు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. అన్ని కులాలు, మతాలు ఇందులో భాగస్వాములైతే తప్పకుండా 33శాతం గ్రీన్ కవర్ వస్తుంది. తెలంగాణ అంతా సస్యశ్యామలంగా, సురక్షితంగా ఉండడానికి అవకాశం ఉందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవనీయులు రామచంద్రరావుగారు అడిగిన విషయం గురించి చెబుతున్నాను. నేషనల్ హైవేల మీద మొక్కలు నాటితే, రోడ్ వైడెనింగులో అవి పోయే అవకాశం ఉందని వారు చెప్పారు. అది కూడా మాదృష్టిలో ఉంది. గౌరవ సియం గారి సూచన మేరకు అక్కడ మూడు వరుసలుగా తీసుకున్నాం. వైడెనింగులో మొదటి వరుసలో పోవడానికి అవకాశం ఉన్న మొక్కలు ఏవైతే ఉన్నాయో వాటికి సంబంధించి ఐదు నుంచి ఏడు సంవత్సరాల జీవిత కాలం ఉండే పూల మొక్కలను మాత్రమే తీసుకున్నాం. మిగతా రెండు వరుసలలో వృక్షాలుగా ఎదిగే అవకాశం ఉన్న మొక్కలను తీసుకోవడం జరిగింది. ఆవిధంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని వారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: 26.12.2016, సోమవారం ఉదయం పది గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేయడమైనది.

(The House, then adjourned at 1.25p.m. to meet again at 10.00 a.m. on Monday, 26th December, 2016)

☺☺☺

**"Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad."**